తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ గురువారం, 27 జూన్ 2024 పేజీలు-12

## సింగరేణిని నిర్వీర్యం చేసే కుట్ర

### కలెక్టరేట్ ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

భూపాలపల్లి,జూన్26: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనులనువేలం వేయడాన్ని రద్దు చేయాలని నిరసిస్తూ బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమితి సభ్యుడు మోటపలుకుల రమేశ్, భూపాలపల్లి పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధి కారంలోకి రాగానే 60 సింగరేణి బ్లాకులను వేలం వేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పగించడం వల్ల అనేకమంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయి, వారి కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఉత్తర తెలంగాణకు గుండెకాయ లాంటి సింగరేణి సంస్థను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర బొగ్గు గనుల శాఖ

మిగతా 2లో..

## రాష్ట్రానికి అన్ని రకాలుగా సహకారం

# అందించండి

### రాష్ట్రంలో రహదారులకు నిధులు కేటాయించండి

### తెలంగాణకు వరంగా రీజినల్ రింగ్ రోడ్డు

### డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

న్యూఢిల్లీ,జూన్26: రాష్ట్రంలోని జాతీయ రహదారుల సహా అనేక అంశాలపై కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి గడ్కరీతో చర్చించినట్టు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్, హైదరాబాద్– విజయవాడ రహదారిని ఆరు లేన్లుగా మార్చే అంశంపై గడ్కరీతో చర్చించామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కలిసి పలు అంశాలను గడ్కరీ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. రాష్ట్రానికి అన్ని రకాలుగా సహకారం అందించాలని గడ్కరీని కోరామని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ప్రాజెక్టు తెలంగాణకు ఒక వరంగా మారుతుందని

మిగతా 2లో..



## రాహుల్ ప్రధాని అయివుంటే ఐటిఐఆర్ వచ్చేది

### ఇప్పటికైనా బిజెపి ఎంపిలు పట్టుబట్టాలి

### కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి డిమాండ్

హైదరాబాద్,జూన్26: రాహుల్ ప్రధాని అయివుంటే ఈపాటికే తెలంగాణకు ఐటిఆఐఆర్ వచ్చివుండేదని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు. 2014 తర్వాత బీజేపీ అధికారంలోకి వచ్చి దాన్ని రద్దు చేశారు.. వాస్తవం కాబట్టి మాట్లాడినా, అవగాహన లేకుండా.. అనాలోచితంగా కూడా మాట్లాడలేదని ఆయన పేర్కొన్నారు. మోడీ ఐటిఐఆర్‌ను రద్దు చేయకపోయి ఉంటే పదేళ్ళలో 15 లక్షల ఉద్యోగాలు వచ్చేవి.. ఆధారాలతోనే నేను మాట్లాడిన.. ఇప్పుడు ఆధారాలు కూడా చూపెడుతున్నాను.. రాజకీయ విమర్శ కాదు.. ప్రభుత్వం మీద విమర్శ

మిగతా 2లో..



## ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ తీర్పు రిజర్వ్

హైదరాబాద్,జూన్26: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులు తిరుపతన్న, భుజంగరావు, ప్రణీత్‌రావు బెయిల్ పిటిషన్లపై నాంపల్లి కోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును గురువారానికి రిజర్వు చేసింది. తాము బెయిల్ పిటిషన్ వేసినప్పుడు కోర్టులో ఛార్జిషీట్ లేదని నిందితుల తరపు న్యాయవాది వాదించారు. కేసులో అరెస్టయిన 90 రోజుల్లో ఛార్జిషీట్ వేయకపోతే మ్యాండేటరీ/డిఫాల్ట్ బెయిల్ ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులు చెబుతున్నాయని నిందితుల తరపు న్యాయవాదులు కోర్టులో ప్రస్తావించారు. 90 రోజుల్లోనే తాము ఛార్జిషీట్‌వేశామని, వివరాలు సరిగా లేవని తిప్పి పంపడంతో తిరిగి మళ్లీ వేసినట్టు పోలీసుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఛార్జిషీట్ తిప్పి పంపినంత మాత్రాన ఛార్జిషీట్ వేయనట్లు కాదన్నారు.

## తెలంగాణకు నిధులు రాబట్టడమే లక్ష్యం

### రాహదారుల ప్రాజెక్టులపై గడ్కరీతో చర్చించా

### రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి




న్యూఢిల్లీ,జూన్26: కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులను సాధించడమే తమ లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అందుకోసమే వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని వివిధ రహదారుల ప్రాజెక్టుల విషయమై దిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. జాతీయ రహదారులకు సంబంధించి గత అయిదేళ్లలో తెలంగాణకు అతి తక్కువ నిధులు వచ్చాయి. భూసమీకరణ, ఇతర అంశాలను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. దాంతో పనులు ఆగిపోయాయి. 2016లో ప్రకటించిన రీజినల్ రింగ్‌రోడ్డును మరిచిపోతే మా ప్రభుత్వం వచ్చిన తరువాత కదలిక తీసుకొచ్చాం. యుటిలిటీ ఛార్జీలను భరిస్తామని చెప్పాం. కేంద్రమంత్రి గడ్కరీ స్పందించి

మిగతా 2లో..

## ఓవైసీ లాంటివారితో దేశానికి ప్రమాదం

### ఇలాంటి వారిని పార్లమెంట్‌కు పంపడం ముప్పు

### అసదుద్దీన్ పార్లమెంట్ వ్యాఖ్యలపై మండిపడ్డ మాధీవీలత

హైదరాబాద్త,జూన్26: పార్లమెంట్‌లో ఎంపీగా ప్రమాణ స్వీకారం సందర్భంగా హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత కొంపెల్ల మాధవీలత తీవ్రంగా స్పందించారు. ఒవైసీ పార్లమెంట్‌లో అల్లాహుఅక్బర్ తో పాటు జై పాలస్తీన్ అనడంపై

మిగతా 2లో..



# రోడ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలి

మేయిన్ పేజీ తరువాయి..

వసూలుకు కీలకమైన వెహికల్ ట్రాకర్ సిస్టమ్ యూనిట్‌ను ఆయా వాహనాల్లో అమర్చాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే వాహనాలు టోల్ ఎ÷–లాజాల వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు. దశలవారీగా ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నారు. ఈ విధానం వల్ల ప్రభుత్వానికి రూ.10వేల కోట్లు అదనపు ఆదాయం సమకూరనుందని గడ్కరీ తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు సహా తెలంగాణలో రోడ్డు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని సెం రేవంత్ రెడ్డి కేందరమంత్రి నితన్ గడ్కరిని కోరారు. అనేక ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరగా క్లీయర్ చేయాలని కోరారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బుధవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్టానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై చర్చించారు. ఈ భేటీకి సంబంధించిన అంశాలను మీడియాకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ క్రమంలో ఆర్ఆర్ఆర్ పై తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. తెలంగాణకు కావాల్సిన రోడ్ల నెట్‌వర్క్‌కు కావాల్సిన అంశాలపై ప్రెజెంటేషన్ ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో రోడ్డు నెట్‌వర్క్ విస్తరణ పైన సుదీర్ఘంగా నితిన్ గడ్కరీతో చర్చించామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టే అంశంపై చర్చించామన్నారు. విజయవాడ రోడ్డును ఆరు లైన్లుగా మారుస్తామని ప్రకటించారు. హైదరాబాద్ కల్వకుర్తి రోడ్డుపై చర్చించామన్నారు. వారం రోజుల్లో అన్ని శాఖలతో కలిపి మరో సమావేశం పెడతామని తెలిపారు. అన్ని శాఖల నుంచి ఒకేసారి క్లియరెన్స్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ÷ఖజనల్ రింగ్ రోడ్డుపై లోతుగా చర్చించామని.. వారు దానికి అంగీకరించారని వివరించారు. విజయవాడ – హైదరాబాద్ రోడ్డుకు టెండర్లను పిలిచేందుకు అంగీకరించారని చెప్పారు. హైదరాబాద్ – కల్వకుర్తి రోడ్లు, ఇతర రోడ్లపై చర్చ జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావాల్సిన అన్ని సహాయక సదుపాయాలు కలిపిస్తామని నితిన్ గడ్కారీకి చెప్పామని అన్నారు. వారం రోజుల్లో హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో అన్నిశాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తున్న నితిన్ గడ్కారీకి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో పలు విషయాలపై చర్చించామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రోడ్లు, భూ సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించలేదని మండిపడ్డారు. హైదరాబాద్, అమరావతి రెండు రాజధానుల మధ్య ఆరు లైన్ల రోడ్డు నిర్మిస్తున్నామని ... రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. అలాగే ఎక్స్‌ప్రెస్‌వే కూడా నిర్మిస్తామని చెప్పారు. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తామన్నారు. ఎన్నికలు అయిపోయాయి, రాజకీయాలు పక్కనపెట్టి అభివృద్ధి కోసం పని చేస్తామని స్పష్టం చేశారు. చాలా రోడ్ల సమస్యలపైన ఈరోజు క్లారిటీ వచ్చిందన్నారు. ఉప్పల్ ఘట్‌కేసర్ ఫ్లై ఓవర్‌ను ఏడాదిన్నరలో పూర్తి చేస్తామని వివరించారు. తెలంగాణ అభివృద్ధి మాత్రమే ముఖ్యమని.. తమ మధ్య ఎలాంటి రాజకీయాలు లేవని, అందరం బాగానే ఉన్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## ఓవైసీ లాంటివారితో దేశానికి ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఆమె తీవ్ర అభ్యంతరం తెలిపారు. అల్లా అన్న నోటితో జై పాలస్తీన్ అనడం ఏంటని.. అతని ఉద్దేశాలు ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి వారి వల్ల దేశ భద్రతకు ముప్పు అని.. తక్షణం ఇతణ్ని విచారణ చేయాల్సి ఉందని ఓ వీడియోను విడుదల చేశారు. 'పార్లమెంటులో జై బోలో భారత్ మాతాకీ అనాల్సిన నోటి నుంచి జై పాలస్తీనా అనే మాట ఆయన నోటి నుంచి వచ్చిందంటే.. దేశానికే దౌర్భాగ్యం. ఇలాంటివారిని ప్రోత్సహిస్తున్నందుకు 130 కోట్ల మంది భారతీయులు మనల్ని మనమే ప్రశ్నించుకోవాలి. రజాకార్ల నుంచి వచ్చి.. వారిని చంపి వారి ఎంఐఎం పార్టీని కైవసం చేసుకొని గత 40 నుంచి 50 ఏళ్ల నుంచి తెలంగాణలో పాలన చేస్తున్నారు. ఇక్కడ ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో.. వీరికి మద్దతివ్వడం ఆనవాయితీగా వస్తోందని మండిపడ్డారు. తమ్ముడు చిటికె వేస్తాడు.. 15 నిమిషాల్లో ఖబడ్దార్ ఈ దేశాన్ని శ్మశానం చేస్తా అంటాడు. నేను ఆపాను కాబట్టే అతను ఆగుతున్నాడు.. లేదంటే ఏం చేస్తాడో చూస్కోండి అని అన్న అంటాడు. వీరు ఏం చేస్తారు? జై పాలస్తీన్ అని పార్లమెంట్‌లో అన్నప్పుడు వీరి మనస్తత్వం ఏంటి? ఇలాంటి వారిని మనం పార్లమెంట్‌లోకి తీసుకొచ్చి కూర్చోబెడుతున్నాం. ప్రశ్నించేవారు లేరా? ఈ దేశ సంరక్షణ ఏ దిశగా వెళ్తోంది. 130 కోట్ల జనాభా మధ్యలో ఇలాంటి వారు మనతో ఉండడమే కాకుండా.. అక్రమ మార్గంలో ప్రజాప్రతినిధులై పార్లమెంటులో కూర్చొంటే దానికి రక్షణ ఎక్కడుంది? వీరు హమాస్ వాళ్లా? వారి కోసం పని చేస్తారా? హమాస్ ఆశయాలను భారత దేశంలో అమలు చేయడానికో.. లేదా వారిని సంతృప్తి పర్చడం కోసం ఇక్కడ పని చేస్తున్నారా? ఏ దేశంలో అయినా పుట్టిన వారు అదే తన మాతృభాష, మాతృభూమిని పాటించి, అదే తన జీవిత లక్ష్యం అని అనుకుంటారు. వీరి ఉద్దేశం అలా లేదు. వీరెప్పుడూ పేరు, ప్రఖ్యాతి, డబ్బు కోసం పరితపించే వికృతమైన వ్యక్తులు వీరు. భగవత్ నామం అల్లా అని పేరు చెప్పి.. జై పాలస్తీన్ అన్నాడంటే.. అతని మనస్సులోంచి వచ్చిన మాటలివి. అతను ఎందుకు ఈ మాటలు అన్నాడు. కచ్చితంగా జాతీయ భద్రతా మండలి వారు ఒవైసీని కూర్చోబెట్టి ప్రశ్నించాలి. అతని మదిలో ఏ ఆలోచనలు ఉన్నాయో తేల్చాలి. ఇప్పుడు కనుక మనం మేల్కోకపోతే, పరిష్కరించుకోకపోతే.. ఈ భారత్ శత్రువులకు పాలు పోసి పెంచినట్లు అవుతుంది' అని మాధవీ లత అన్నారు.

## రాహుల్ ప్రధాని అయి-ఎవుంటే ఐటిఐఆర్ వచ్చేది

మొదటిపేజీ తరువాయి..

చేయాలని చేస్తుంది కాదు అని జగ్గారెడ్డి తెలిపారు. ఇక, ఐటీఐఆర్ మళ్ళీ తీసుకుని రావాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్ అనుకుని ఉన్న నాలుగు ఎంపీ సీట్లను బీజేపీకే ఇచ్చారు ప్రజలు.. రఘునందన్ రావు.. మీకు ప్రజలు బాధ్యత ఇచ్చారు కాబట్టి అడుగుతున్నాం.. రాహుల్ గాంధీని ప్రధాని చేసి ఉంటే.. మేమే ఐటీఐఆర్ తెచ్చే వాళ్ళం అని పేర్కొన్నారు. మేము ప్రతిపక్ష పార్టీగా ఐటీఐఆర్ కావాలని అడుగుతున్నాం.. మంజూరు చేయించి మీరే క్రెడిట్ తీసుకోండి.. పార్లమెంట్ సమావేశాలు అయిపోయాక.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ని కలిసి వినతి పత్రం అందిస్తామన్నారు. రద్దైన ఐటీఐఆర్ మళ్ళీ తెండి అని అడుగుతా.. సెప్టెంబర్ లో ఐటీఐఆర్ అనుమతి వచ్చింది.. ఐటీ ఏర్పాటుకు 50 వేల ఎకరాల్లో పెడితే.. 60 లక్షల ఉద్యోగాలు వచ్చేవి అని అంచనా వేశారు.. కానీ, 2016 ఏప్రిల్ లో మోడీ ప్రభుత్వం ఐటీఐఆర్ పక్కన పెట్టింది.. ఇప్పటికైనా, 8 మంది ఎంపీలు, రాజ్యసభ ఎంపీ ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఐటీఐఆర్ తేవాలి అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఐదు రోజులకు ఒకసారి దీని మీద మాట్లాడతా.. రూలింగ్ పార్టీకి గుర్తు చేయడమే మా బాధ్యత కాబట్టి గుర్తు చేస్తున్నామని జగ్గారెడ్డి వెల్లడించారు.

## తెలంగాణకు నిధులు రాబట్టడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

తామే భరిస్తామని భరోసా ఇచ్చారు. 50-50 షేరింగ్‌లో భూసమీకరణ ప్రారంభించాలని తాజా సమావేశంలో నిర్ణయించామని అన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాలకు ఉపయోగకరమైన 6 లేన్ గురించి కూడా చర్చించాం. రెండేళ్లలోపే విజయవాడ–హైదరాబాద్ మార్గాన్ని రూ.4వేల కోట్ల బ్జడెట్‌తో పూర్తి చేయనున్నామని, ఏపీ విభజన చట్టం ప్రకారం గ్రీన్‌ఫీల్డ్ హైవేకు రూపకల్పన చేస్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. అన్ని వినతులపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. తెలంగాణకు రావాల్సిన నిధులన్నీ సాధించడమే మా లక్ష్యం.

జవాబుదారీతనంగా పని చేయడం మాకు తెలుసు కాబట్టే ఇంత మంది మంత్రులం ఢిల్లీకి వచ్చి మాట్లాడుతున్నాం. ఉప్పల్–ఘట్‌కేసర్ రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్న నేపథ్యంలో వాటిని త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం' అని కోమటిరెడ్డి తెలిపారు.

## సింగరేణిని నిర్వీర్యం చేసే కుట్ర

మొదటిపేజీ తరువాయి..

మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ప్రైవేటీకరణను అడ్డుకోకపోవడం సిగ్గుచేటన్నారు. సింగరేణికి నూతన గనులు రాకుంటే 5 సంవత్సరాల్లోనే మూతపడే ప్రమాదం పొంచి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నూతన గనులకు పర్మిషన్ ఇచ్చి బొగ్గు ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా బొగ్గు గనుల వేలాన్ని విరమించుకోకుంటే రాబోయే రోజుల్లో సిపిఐ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ట్రాక్టర్ బైక్ ఢీకొని ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు



**బషీరాబాద్ జూన్ 26 ప్రజా జ్యోతి**

ట్రాక్టర్ బైక్ ఢీకొని ఒకరు మృతి మరొకరు తీవ్ర గాయాలైన సంఘటన బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్ గ్రామ పరిధిలో చోటుచేసుకుంది, ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం దశరథ, అదే గ్రామానికి చెందిన మహబూబ్ సాబ్ బషీరాబాద్ నుంచి వారి స్వగ్రామానికి బైక్ పై వెళ్తున్నారు. గ్రామ శివారికి చేరుకోగానే రోడ్డు ప్రమాదానికి గురి అయ్యారు. ఈ ప్రమాదంలో దశరథ (వీఆర్ఏ)కు తలకు తీవ్రగాలై అక్కడికక్కడే మృతి చెందాడు, మహబూబ్ సాబ్ కు తీవ్ర గాయాలయ్యాయి మహబూబ్ సాగును చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తీసుకువెళ్లారు, దశరథ మృతదేహాన్ని తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం మార్చురీకి తరలించారు, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులు అరెస్ట్

### – ద్విచక్ర వాహనం, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం

దౌల్తాబాద్ రాయపోల్ జూన్ 25 (ప్రజా జ్యోతి) : గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను అరెస్టు చేయడంతో పాటు వారి నుంచి 900 గ్రాముల గంజాయి, ద్విచక్ర వాహనం మూడు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ఇందుప్రియల్ ఎక్స్ రోడ్ లో ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు దొనపల్లి రాజు, పిట్ల నవీన్, తొర్రి దర్శన్ లను పట్టుకొని విచారించగా వారి వద్ద నుండి 900 గ్రాముల గంజాయి, ద్విచక్ర వాహనం, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో హోటల్లు, కల్లు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు గంజాయి కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళ్తున్నారో వారి కదలికలపై దృష్టి సారించాలని తెలిపారు. గ్రామాలలో ఇతర ప్రదేశాలలో గంజాయి కలిగి ఉన్న విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిందితులను చాకచక్యంగా పట్టుకొని గంజాయి స్వాధీనం చేసుకున్నందుకు ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్, సిబ్బందిని ఏసిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ లతీఫ్, రాయపోల్ ఎస్సై రఘుపతి, ఏఎస్ఐ సాయిలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మఖ్తల్ వ్యాప్తంగా పాఠశాలల బంద్ విజయవంతం

### విద్య హక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం పేద విద్యార్థులకు కేటాయించాలి –ఏబీవీపీ రాష్ట్ర నాయకులు ఎస్.వినయ్ కుమార్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 26 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని,ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని,అలాగే విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలను బంద్ పిలుపునివ్వడంతో నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ విజయవంతంగా కొనసాగింది.

ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ జరగక విద్యార్థులు విద్యకు దూరం కావాల్సి వస్తుంది అని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు





వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తూ (పుస్తకాలు,యూనిఫామ్ ,బెల్ట్ టై) వంటి అమ్ముకుంటూ విచ్చలవిడిగా రాజ్యం ఏలుతున్నారని పలుమార్లు పుస్తకాలు అమ్మతున్నారని ఆధారాలతో ప్రత్యక్షంగా అధికారులకు పట్టించిన నామమాత్రపు చర్యలు తీసుకుని ప్రవేట్ యాజమాన్యాలు ఇచ్చే సొమ్ముకు అమ్ముడుపోతున్నారు. ఇకనైనా జిల్లా విద్యాధికారి మొద్దు నిద్ర వీడి విద్యార్థులకు న్యాయం చేయాలని వార్తలు. అలాగే అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకొని నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలకు గుర్తింపును రద్దు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా మెగా డి.ఎస్.సి ద్వారా అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సత్వరమే భర్తీ చేయాలని అలాగే ప్రైవేట్ పాఠశాలలో 25% పేద మధ్య తరగతి విద్యార్థులకు కేటాయించాలి. ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి మెగా డీఎస్సీ ద్వారా 24 వేలకు పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు అన్ని భర్తీ చేసేందుకు వెంటనే ప్రణాళికను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి, ఉపాధ్యాయ కొరత లేకుండా అధ్యాపక అధ్యపెకేతర సిబ్బందిని నియమించాలని ఖాళీగా ఉన్నటువంటి డిఇఓ ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలి విద్య హక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం పేద విద్యార్థులకు కేటాయించాలి. ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలల్లో తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి వంశి,సంయుక్త కార్యదర్శి వినయ్ , నగర ఉపాధ్యక్షుడు నిఖిల్, నరేష్ , నిహల్, సందీప్ , రాహూల్, రాజు ,శరణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ నూతన యం పీ ఓ గా రామన్న

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్26:** నారాయణ పేట జిల్లా మద్దూరు మండలమునకు మంగళవారం రోజు మద్దూర్ మండల యం పీ ఓ గా రామన్న బాధ్యతలు తీసుకున్నారు. మద్దురులో పనిచేస్తున్న యం పీ ఓ విజయ లక్ష్మి కృష్ణ మండలమునకు వెళ్లినారు.కృష్ణ మండలములో పనిచేసస్తున్న రామన్న మంగళ వారం నాడు బదిలీపై మద్దూరు మండల యం పీ ఓ గా బాధ్యతలు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో మంచి నీరు,శాని టేశన్ చేయించి పంచాయతీ కార్యదర్శులను విదిగా పనిచేసే విధంగా పర్యవేక్షణ చేస్తూ ఉంటానని తెలియ జేశారు.



# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### రాయపోల్ ఎస్సై రఘుపతి
### దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్

**రాయపోల్ /దౌల్తాబాద్ జూన్ 26 (ప్రజా జ్యోతి):** సరైన మార్గదర్శకం లేకుండా తెలిసి తెలియని వయసులో నేటితరం యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును శిథిలం చేసుకుంటున్న ఎన్నో సంఘటనలను నేటి సమాజంలో చూస్తున్నామని రాయపోల్ ఎస్ఐ రఘుపతి, దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. బుధవారం రాయపోల్ దౌల్తాబాద్ మండల కేంద్రాలలో మాదకద్రవ్యాల నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల చేత అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల సమస్య ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను తాకి బహుముఖ సవాలును విసురుతుంది. మాదకద్రవ్యాల వినియోగ రుగ్మతలతో పోరాడుతున్న వ్యక్తుల నుంచి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వ్యవస్థీకృత నేరాల యొక్క పరిణామాలతో పోరాడుతున్న సంఘాల వరకు, మాదకద్రవ్యాల ప్రభావం చాలా విస్తృతమైనది సంక్లిష్టమైనది. ఈ సవాలును పరిష్కరించడానికి ప్రధానమైనది, నివారణ మరియు చికిత్సకు ప్రాధాన్యతనిచ్చే శాస్త్రీయ సాక్ష్యం ఆధారిత విధానాన్ని అవలంబించడం అత్యవసరం ఉందని గ్రహించి డ్రగ్స్ అండ్ క్రైమ్ పై ఐక్యరాజ్యసమితి కార్యాలయం ఈ సంవత్సరం థీమ్ అనే నినాదంతో మాదకద్రవ్యాల దుర్వినియోగం లేని ప్రపంచాన్ని సాధించడంలో చర్యలు, సహకారాన్ని బలోపేతం చేసేందుకు, ప్రభావవంతమైన ఔషధ విధానాలు సైన్స్, పరిశోధన, మానవ హక్కుల పట్ల పూర్తి గౌరవం, కరుణ మాదకద్రవ్యాల వినియోగం యొక్క సామాజిక, ఆర్థిక ఆరోగ్యపరమైన చిక్కులపై లోతైన అవగాహన కలిగి ఉండాలని ఈ సంవత్సరం ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవ ప్రచారం గుర్తించిందన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన



అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన ఉపన్యాస పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీఎస్ఓ సుగంధ లత, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు

### యువత గొప్ప కలలు కానీ వాటి సాకారానికి పాటు పడాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 26(ప్రజా జ్యోతి):** మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్



ఆదర్శ్ సురభి అన్నారు.జూన్ 26న ప్రపంచ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా దినోత్సవాన్ని పోలీస్,జిల్లా సంక్షేమ దాఖలు సంయుక్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన భారీ ర్యాలీలో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్ లోక్ నాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలను ఒక్కసారి వాడి చూద్దామని ఒక్కసారి వాడటం వల్ల బానిస అయిపోనని అనుకొని మొదటిసారి వాడతారన్నారు.ఆ ఒక్కసారి అని చేసిన మొదటి తప్పుకే యువత కాలక్రమేణా బానిసలై తన జీవితం తో పాటు తనపై ఆధార పడి ఉన్న కుటుంబ సభ్యుల జీవితాలు ఛిద్రం అయిపోతాయని పేర్కొన్నారు.అందుకే యువత ఆ ఒక్కసారి కూడా సిగరెట్, గుట్కా, పాన్ మసాలా, గంజాయి వంటి వాటి జోలికి పోవద్దని పిలుపునిచ్చారు.యువత గొప్ప కలలు కానీ వాటి సాకారానికి పాటు పడాలని కోరారు.జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడైనా మత్తు పదార్థాలు వాడినట్లు తెలిసిన,ఉత్పత్తి చేసిన పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు.జిల్లా ఎస్పీ.రక్షిత కృష్ణ మూర్తి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల వాడకం నుండి దూరంగా ఉండాలని,విద్యార్థులు తమ తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా చెడు అలవాట్లకు గురి కావద్దన్నారు.ఎవరైనా తమ ఇంట్లో కాని స్నేహితులు కానీ చెడు అలవాట్లకు గురి అవుతుంటే వెంటనే పోలీస్ శాఖకు



సమాచారం ఇవ్వాల్సిందిగా తెలియజేశారు.యువత తమ భవిష్యత్తుతో పాటు తల్లిదండ్రుల జీవితాల్లో పెను విషాదాన్ని నింపుతాయి అనే నిజాన్ని మరచిపోవద్దని హితవు పలికారు.మాదక ద్రవ్యాల ఫ్రీ జిల్లాగా వనపర్తి నీ తీర్చిదిద్దాలని తద్వారా రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగినది మన భారత దేశమని అందువల్ల యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు యువత చేతుల్లో ఉందన్నారు. అందుకే యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి తప్ప ఎప్పటికీ మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని సూచించారు.అంతకు ముందు జిల్లా సాంస్కృతిక శాఖ కళాకారులు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను తమ పాటల రూపంలో వినిపించి ఆకట్టుకున్నారు.అనంతరం బాలుర కళాశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు సాగిన విద్యార్థుల భారీ ర్యాలిని కలెక్టర్, ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు.అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అదనపు ఎస్పీ తేజావత రామదాసు, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ, ఇతర జిల్లా అధికారులు,పోలీస్ శాఖ అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా పగడ్బందీ చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్26:** సీజనల్ వ్యాధులు రాకుండా పగడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా



పట్నాయక్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ తో కలిసి డిస్ట్రిక్ట్ కోఆర్డినేషన్ కమిటీ అధికారులతో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీలలో శానిటేషన్ పెంచాలన్నారు.పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నారాయణపేట మక్తల్ కోస్గి పట్టణ పరిసర వార్డులలో డ్రైనేజీలు రోడ్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు స్థానిక కేబుల్ ఛానల్ ద్వారా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.పైప్ లైన్ లీకేజీ లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు.డీఈఓ పరిధిలో పాఠశాలల వంటగదులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ జిల్లాలో మలేరియా డెంగ్యూ లాంటి కేసులు లేవని డిపిఓ పరిధిలో గ్రామపంచాయతీల శానిటేషన్ పనులు చూడాలన్నారు.మురుగు కాలువల



పరిశుభ్రత కాలువలలో ఆయిల్ బాల్స్ వేయడం వీధులలో ఫాగింగ్ చేయడం వల్ల దోమల నివారణ జరుగుతుందని తెలిపారు.డి ఎం హెచ్ ఓ ఆధ్వర్యంలో క్యాంపులు ఏర్పాటు చేసి శానిటేషన్ పై అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో మాసాల వారిగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

ఈ సమావేశంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి,, సూపరింటెండెంట్ రంజిత్,ప్రోగ్రాం ఆఫీసర్ రాఘవేంద్ర రెడ్డి,ఈ ఈ రంగారావు, డియల్.పిఓ సుధాకర్ రెడ్డి,జి. సి. డి.ఓ పద్మనాళిని,డి ఆర్ డి ఎ రాజేశ్వరి,డి డబ్ల్యు ఓ నరసింహారావు,ట్రైబల్ అధికారి యాదమ్మ, ఎ. ఎస్. డబ్ల్యూ ఓ కన్యాకుమారి,మున్సిపల్ కమిషనర్లు,నారాయణపేట,మక్తల్, కోస్గి,డిపిఆర్ఓ ఎంఏ రషీద్ మత్స్యశాఖ అధికారి రానా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కెటిఆర్ పరామర్శ

**హైదరాబాద్,జూన్26:** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు బుధవారం పరామర్శించారు. ఆయన సతీమణి మృతితో విషాదంలో ఉన్న సత్యం కుటుంబాన్ని పరామర్శించి కేటీఆర్ ఓదార్చారు. ఆల్వాల్‌లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని రూపాదేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కేటీఆర్ వెంట కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు. కాగా.. ఎమ్మెల్యే సత్యం భార్య రూపాదేవి వారం క్రితం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఆమెకు గైనిక్ సమస్యలు ఉన్నాయని, కడుపునొప్పి తట్టుకోలేకే బలవన్మరణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే సత్యం, రూపాదేవిలది ప్రేమ వివాహం. బీఎల్, బీఈడీ పూర్తిచేసిన ఆమె.. ప్రభుత్వ టీచర్‌గా ఉద్యోగం సాధించారు.

## ఎమర్జెన్సీ అంటే..గోధ్రా అంటాం: విహెచ్

హైదరాబాద్,జూన్26: ఎమర్జెన్సీ కనిపించిన వాళ్లకి గోధ్రా కనిపించలేదా? అని టీపీసీసీ మాజీ చీఫ్ వి.హనుమంతరావు ప్రశ్నించారు. ఇందిరా గాంధీ దేశం కోసం ప్రాణాలు



అర్పించిందని కొనియాడారు. బుధవారం గాంధీభవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. ఆమె దేశానికి ఏం తక్కువ చేసిందని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మర్జ÷న్సీ గూర్చి మాట్లాడితే తాము గోద్రా గురించి మాట్లాడుతామని హెచ్చరించారు. బీజేపీ నేతలు ఎమ్మర్జ÷న్సీ భాష మాట్లాడితే తాము గోద్రా భాష మాట్లాడతామని వీహెచ్ వార్నింగ్ ఇచ్చారు.

## చిన్నారిపై దుర్మార్గుడి అత్యాచారయత్నం

**హైదరాబాద్,జూన్26:** హైదరాబాద్ ఎల్బీనగర్ లో దారుణం జరిగింది. అభం శుభం తెలియని నాలుగేళ్ల చిన్నారిపై శ్రీకాంత్ అనే కామాందుడు అరాచకానికి పాల్పడ్డాడు. చిన్నారిని బాత్ రూంలోకి తీసుకెళ్ళి అత్యాచార యత్నం చేశాడు. చిన్నారి అరుపులుతో తల్లి బాత్ రూం వద్దకు వెళ్లి చూసింది. లోపల నుంచి అరుపులు వస్తుండటంతో గట్టిగా బాత్ రూం డోర్ ను తన్నింది. దీంతో అలర్ట్ అయిన శ్రీకాంత్ తల్లిని తోసేస్తూ బాత్ రూంలోంచి బయటకు పరుగు తీశాడు. ఆదివారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియని తల్లిదండ్రులు దిక్కు తోచని స్థితిలో గడిపారు. 10రోజుల క్రితమే వారు ఏపీ నుండి హైదరాబాద్‌కు బతుకుదెరువు కోసం వచ్చినట్టు తెలుస్తుంది. నిందితుడు జిహెచ్ఎంసి లో వర్కర్ గా పనిచేరుస్తున్నట్లు సమాచారం.

## అది పులి కాదు..అడవి పిల్లి

### అటవీ అధికారుల వెల్లడి

హైదరాబాద్,జూన్26:
శంషాబాద్ మండలం ఘాన్సీమియాగూడలో ఆపరేషన్ చిరుతలో ట్విస్ట్.. అది పులి కాదు.. అడవి పిల్లి అని అటవీశాఖ అధికారులు వెల్లడించారు. గత శనివారం అర్ధరాత్రి ఘన్సిమియాగూడ పరిసరాల్లో రెండు లేగ దూడలు, ఓ కుక్కపై చిరుత దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. ఆదివారం రాత్రి శంకరపురం గ్రామంలోని ఐఎంటీ కాలేజీ సమీపంలో తిరుగుతుండగా అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డ్ అయింది. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు సోమవారం ఐదు ట్రాప్ కెమెరాలు, బోన్లు ఏర్పాటు చేశారు. చిరుతను పట్టుకునేందుకు ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అది చిరుత పులి కాదని గుర్తించారు. ట్రాప్ కెమెరాకు అడవి పిల్లి కదలికలు చిక్కాయి. కెమెరాలు రికార్డ్ అయిన దాని కదలికలను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు.. ఘాన్సీమియాగూడలో సంచరిస్తున్నది చిరుతపులి కాదని స్పష్టం చేశారు. ప్రజలు భయపడొద్దు.. అది చిరుత పులి కాదు.. అడవి పిల్లి అని అధికారులు చెప్పారు

# సీజనల్ వ్యాధులపై దృష్టి సారించండి

### మలేరియా, డెంగీ నివారణకు పటిష్ట చర్యలు,
### ప్రతి శుక్రవారం డ్రై డే గా మార్చాలి : నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్,

నాగర్ కర్నూలు జిల్లా (ప్రజా ప్రతినిధి) జూన్ 26
వర్షాకాలం నేపథ్యంలో సీజన్ వ్యాధుల పట్ల సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరములో జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్, స్థానిక సంస్థల






అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, డి ఎం చ్ ఓ సుధాకర్ లాల్ , తో కలిసి సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల పై ,వైద్యాధికారులు, మునిసిపల్అధికారులు ,సంబంధిత శాఖ అధికారుల తో, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి అంటువ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.
సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సమయంలో దోమలు, ఈగలు, వైరస్ బ్యాక్టీరియా వ్యాప్తిచెంది సీజనల్ వ్యాధులు ప్రబలే బెడద ఎక్కువ. ప్రజలపై ప్రతాపం చూపుతాయి. తగిన జాగ్రత్తలు తీసుకుంటే టైఫాయిడ్, మలేరియా, డెంగీ, డయేరియా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధులను నిరోధించవచ్చు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, వాటి నిరోధానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకొని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అని జిల్లా కలెక్టర్ తెలిపినారు ,జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు పారిశుద్ధ కార్మికులు, వైద్య మరియు అంగన్వాడి వర్కర్లు ఏఎన్ఎంలు, ఆశ ,ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి మరియు వారి ఇంటి పరిసరాలను పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం పనులు నిర్వహిస్తూ ఉండాలని, అలాగే ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా నీటి తొట్టిలలో, టైర్ లలో మురికి నీరు ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఇంటి వారు తీసుకోవాలని వారికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇళ్ల పై కప్పు పై టైర్లు, కొబ్బరి చిప్పలు, కూల్ డ్రింక్స్ బిరడాలు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయని తెలియజేశారు. అందువల్ల వీటిలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలనీ చెప్పారు. ప్రతి వార్డుకు ప్రత్యేక అధికారిని నియమించి పర్యవేక్షణ చేయించాలని తెలిపారు. గ్రామాలలో ఏ ఒక్కరు వ్యాధుల బారిన పడకుండా చూడాలని, ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలినట్లయితే తక్షణమే ఆయా గ్రామాలకు వెళ్లి చికిత్స అందించాలని, అవసరమైతే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయతీ బృందాలతో మెడికల్ బృందాలు సమన్వయం చేసుకొని వెళ్లాలని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే పై ప్రజలకు అవగాహన కల్పించాలని, అంగన్వాడి, ఆశా వర్కర్లను భాగస్వాములు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ లు క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్య పనులు, డ్రైనేజ్ వ్యవస్థలు, ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. మునిసిపల్ అధికారులు ఒక ప్రణళికలు రూపొందించుకోవాలి అని తెలిపినారు మున్సిపల్ కమిషనర్లు,ఇంటింటికి తిరిగి ప్రతిరోజు సమావేశాలు నిర్వహించాలి .గ్రామాలలో వాన నీటి గుంతలు ఉండరాదు, ఎక్కడైనా మురికి నీటి, మంచి నీటికి , అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి అని ,ప్రతి మండలం, గ్రామాలలో ఆయిల్ బాల్స్ వేయాలి ,ప్రతి రోజు గ్రామాలలో ఫాగింగ్ చేయాలి, , అని డిపిఓ ని ఆదేసించినారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు
ఈ సమావేశంలో డిపిఓ కృష్ణ, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు నాలుగు మున్సిపాలిటీల కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 26(ప్రజా జ్యోతి ):
గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ఐ .డి ఓ సి సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, ఎంపీఒ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.గ్రామాల్లో పారిశుధ్యం, ఉపాధిహామీ, స్వచ్ఛ భారత్, హరితహారం కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు.గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంటింటి చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.పకడ్బందీగా అమలు జరిగేందుకు ప్రత్యేక అధికారులు వారంలో మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు.ప్రతి గ్రామ పంచాయతీలో మల్టి వర్కర్ ల హాజరు రిజిస్టరు,మురికి కాలువల నిర్వహణ రిజిస్టర్,తాగు నీటి ట్యాంక్ ల శుభ్రం చేసే రిజిస్టర్ (3) రిజిస్టర్లు తప్పకుండా ఉండాలని సూచించారు.ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.దోమలను నివారించి పారిశుధ్య కార్యక్రమం పకడ్బందీగా నిర్వహిస్తే డెంగ్యూ,మలేరియా,చికెన్ గునియా వంటి వ్యాధులను అరికట్టవచ్చున్నారు.మిషన్ భగీరథ నల్లాల సర్వే పూర్తి అయినట్లు ప్రతి గ్రామ పంచాయతీ నుండి ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద ఎవరికైనా మరుగుదొడ్లు అవసరం ఉంటే లబ్ధిదారులను గుర్తించి పంచాయతీ సెక్రెటరీ ద్వారా ఆన్లైన్ లో నమోదు చేయించాలని సూచించారు.ఉపాధిహామీ కింద చేప చెరువులు,నీటి కుంటకు ఏర్పాటుకు రైతులను అవగాహన కల్పించి ఆసక్తి ఉన్న చోట కుంటలు పూర్తి చేయించాలని సూచించారు. ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో 18 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని,లక్ష్యం పూర్తి చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి గ్రామ పంచాయతీకి ఉన్న రోడ్లకు ఇరువైపులా పెద్ద మొక్కలు నాటించాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న లేఅవుట్ లు ఎన్ని



ఉన్నాయి.10 శాతం ల్యాండ్ ఎంత వారి పూర్తి నివేదికలు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు.లేఅవుట్ లలోని 10 శాతం భూమిలో పల్లె ప్రకృతి వనాలు,పట్టణ ప్రకృతి వనాలు పెట్టాలని సూచించారు.అన్ని చోట్లా 6 అడుగుల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గన్ వార్ జెడ్పి సీఈవో యాదయ్య డిఆర్డిఏ పిడి ఉమాదేవి, డిపిఓ కే. రమణ మూర్తి,మండల ప్రత్యేక అధికారులు,ఎంపీడీఓలు,ఎంపీఒలుతదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి:ఎస్సై చంద్రకాంత్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి ) జూన్ 26:**
జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా,పోలీసుశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ,అవగాహన సదస్సు నిర్వహించారు.ఎస్ఐ మాట్లాడుతూ..యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని . బుధవారం మానవపాడు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే , పోలీసుశాఖ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ దగ్గర అవగాహన సదస్సు, ర్యాలీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని యువతను ఉద్దేశించి ఎస్సై డ్రగ్స్ బారిన పడమని తమకు మాట ఇవ్వాలని విద్యార్థినీ విద్యార్థులచే ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి:కోస్గి ఎస్సై 2 నరేష్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్26:
యువత,విద్యార్థులు మాదకద్రవ్యాలకు,మత్తు పదార్థాలకు,గంజాయికి దూరంగా ఉండాలని ఎస్సై నరేష్





అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కోస్గి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాల గురించి మరియు వాటి వల్ల జరిగే అనర్థాలు మొదల విషయాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, పెయింటింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ గారు మాట్లాడుతూ... మానుక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, గంజాయి వాడటం వల్ల శారీరక మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని,మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని, వాటికి బానిసలు కారాదని తెలిపారు. మండలంలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు,తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు గాని, డయల్-100 కు గాని, మాదకద్రవ్యాల సమాచారం తెలిస్తే 8712671111 కి ఫోన్ చేసి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని, లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1444 కి సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ రామకృష్ణ నరసింహ జహంగీర్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోక్సో కేసు లో నేరస్తునికి 20సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష

### 20వేల జరిమానా విధింపు.

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్26:**
లికేసు వివరాలు:లినారాయణపేట జిల్లా ధన్వాడ మండలానికి చెందిన మైనర్ బాలికను శంషాబాద్ లోని సిద్ధార్థ నాగర్ కాలనీకి చెందిన నరసింహ తండ్రి



కృష్ణయ్య వయసు 21 సంవత్సరాలు వృత్తి, కారు డ్రైవర్ అనే వ్యక్తి ఒంటరిగా మా ఇంటిదగ్గర ఉన్న మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని బలాంతంగా తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడినాడని అట్టి విషయం పై బాధితురాలి తండ్రి 16.09.2023 నాడు ధన్వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై రమేష్ కేసు నమోదు చేయగా అప్పటి సీఐ రాజేందర్ కేసును ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తునిపై కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా ప్రస్తుత ఎస్సై రమేష్, సీఐ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ ఆఫీసర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ విజయ్ కుమార్,అరవిందు, ఎచ్ జి హనుమంతు కోర్టులో సాక్షులను క్రమ పద్ధతిలో ప్రవేశపెట్టగా నిందితిని పై నేరం నిరూపణ అయినందున ఈరోజు తేది:26.06.2024 నాడు గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎండి.రఫీ నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, 20,000/- రూపాయల జరిమానా విధించడం జరిగింది మరియు బాధితురాలికి 05 లక్షల రూపాయల పరిహారం ప్రభుత్వం చెల్లించవలసిందిగా తీర్పు ఇవ్వనైనది అని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. కేసు ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తులకు శిక్ష పడకంలో బాగా పనిచేసిన అప్పటి పోలీస్ అధికారులను, ప్రస్తుత పోలీస్ అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో అమ్మాయిలను, మహిళలను వేధించిన,ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# మాదకద్రవ్యాలకు బానిస కావడం వల్ల యువత జీవితాన్ని కోల్పోతుంది

### జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్

### ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీలో జిల్లా కలెక్టర్

**నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 26**
తమ పిల్లలు మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లితండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ అన్నారు. బుధవారం జూన్ 26న ప్రపంచ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా దినోత్సవాన్ని జిల్లా పోలీస్, జిల్లా సంక్షేమ శాఖలు సంయుక్తంగా నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ మైదానంలో నిర్వహించిన భారీ ర్యాలీనీ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు ఎస్పీ



రామేశ్వర్ నాగర్ కర్నూల్ మునిసిపల్ చైర్ పర్సన్ కల్పన, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారిని గాయత్రి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి , డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ లాల్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ లతో కలిసి మాదకద్రవ్యాల వాడకం అనర్థాలపై అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ ప్రారంభించారు. ర్యాలీనీ పోలీస్ స్టేషన్ నుండి శ్రీపురం చౌరస్తా మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించి పాల్గొన్నారు. అధికారులు, సిబ్బందితో నిర్వహించిన ఈ ర్యాలీ మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత%ౌ % డ్రగ్స్ తో స్నేహం చేయొద్దు ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దు.. డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం.. అని నినాదాలతో సాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తమ పిల్లలు మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లితండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఒక్కసారి వాడి చూద్దామని ఒక్కసారి వాడటం వల్ల బానిస అయిపోనని అనుకొని మొదటిసారి వాడతారన్నారు.

ఆ ఒక్కసారి అని చేసిన మొదటి తప్పుకే యువత కాలక్రమేణా బానిసలై తన జీవితం తో పాటు తనపై ఆధార పడి ఉన్న కుటుంబ సభ్యుల జీవితాలు ఛిద్రం అయిపోతాయని పేర్కొన్నారు. అందుకే యువత ఆ ఒక్కసారి కూడా సిగరెట్, గుట్కా, పాన్ మసాలా, గంజాయి వంటి వాటి జోలికి పోవద్దని పిలుపునిచ్చారు.

యువత గొప్ప కలలు కానీ వాటి సాకారానికి పాటు పడాలని కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడైనా మత్తు పదార్థాలు వాడినట్లు తెలిసిన, ఉత్పత్తి చేసిన పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు . జీవితాన్ని మలుచుకునే ఈ వయసులో మాదకద్రవ్యాలకు బానిస కావటం వల్ల జీవితం నాశనం అవుతుందని అన్నారు .ఆలోచన మందగించే ఏదైనా విషంతో సమానమని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో



యువత మాదకద్రవ్యాలకు అలవాటు కావద్దని, ఒకవేళ వాటికి బానిస అవుతే జీవితానికి అర్థమే ఉండదని అన్నారు. యువత కుటుంబానికి అండగా నిలబడాలని కోరారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ.... యువత మత్తు పదార్థాల వాడకం నుండి దూరంగా ఉండాలని, విద్యార్థులు తమ తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా చెడు అలవాట్లకు గురి కావద్దన్నారు. ఎవరైనా తమ ఇంట్లో కాని స్నేహితులు కానీ చెడు అలవాట్లకు గురి అవుతుంటే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. యువత తమ భవిష్యత్తుతో పాటు తల్లిదండ్రుల జీవితాల్లో పెను విషాదాన్ని నింపుతాయి అనే నిజాన్ని మరచిపోవద్దని హితవు పలికారు. మాదక ద్రవ్యాల ఫ్రీ జిల్లాగా నాగర్ కర్నూల్ నీ తీర్చిదిద్దాలని తద్వారా రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగినది మన భారత దేశమని అందువల్ల యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు యువత చేతుల్లో ఉందన్నారు. అందుకే యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి తప్ప ఎప్పటికీ మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు, ఇతర జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, సఖి కోఆర్డినేటర్ సునీత, శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు లేని సమాజం నిర్మిద్దాం : వనపర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి.రజని

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 26(ప్రజా జ్యోతి ):**
మత్తు లేని సమాజాన్ని నిర్మిద్దామనివనపర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి.రజనీ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జాగృతి జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో




ప్రపంచ మత్తు నివారణ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు చట్టంపై అవగాహన కల్పించడం జరిగింది. మాదకద్రవ్యాల వాడకం 1989 నుంచి అంతర్జాతీయంగా నిషేధించబడినదని,గంజాయి,సిగరెట్లు వంటి ద్వారా మెదడుపై నియంత్రణ కోల్పోవడం జరుగుతుందని తెలియజేశారు. సాగు చేయటం, రవాణా చేయటం,అమ్మటం కొనటం వాటిని సేవించటం నేరమని తెలిపారు. యువత చిన్నప్పటి నుంచే మత్తుపదార్థాలకి బానిస అవుతున్నారని ఇండియాలో నిర్వహించిన ఒక సర్వే ప్రకారము ఏడు కోట్ల మంది జనాభా ఇప్పటికే మత్తు పదార్థాలకు బానిస అయ్యారని తెలియజేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా కార్యదర్శి. రజనీ మాట్లాడుతూ యువత విద్యార్థులు ప్రజలు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల సేవనం వలన ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని మత్తుని సమాజానికి దూరంగా ఉంచాలని సూచించారు. మత్తు పదార్థాల సేవనం వలన క్యాన్సరుమరియు శరీరము నిశ్శత్తువుగా అయిపోతుందని తెలిపారు. మత్తు పదార్థాలను సేవించడం నిలువ ఉంచటం ఉంచడం నార్కోటిక్ డ్రగ్స్ చట్ట ప్రకారము శిక్ష విధించబడుతుందని, మత్తు పదార్థాలను ప్రేమించినట్లు రుజువైతే ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తారని, మత్తు పదార్థాలను రవాణా చేసినట్లు నిరూపణ అయితే 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు ఫైన్ విధిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి,కార్యదర్శి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత విద్యార్థులు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు మత్తు పదార్థాల సేవనం వలన ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని మత్తుని సమాజానికి దూరంగా ఉంచాలని సూచించారు. న్యాయస్థానాలలో సేవలకు ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని వాటిని వాటిని అందరూ వినియోగించుకోవాలని చెప్పారు. న్యాయ సేవలు విస్తరణకు ప్రజలలో అవగాహన కల్పించేందుకు న్యాయవ్యవస్థలు లోకదాలత్ అనే విధానాన్ని తీసుకొచ్చారని వివరించారు. మత్తు పదార్థాలను నిషేధిద్దాం అని ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులు ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో మత్తును వ్యతిరేకించే పలు నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులు మనోహారాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ జె వెంకటేశ్వరరావు, వనపర్తి టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ జయన్న,బాలనాగయ్య,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు డి కృష్ణయ్య, సఖి కేంద్రం నిర్వాహకురాలు కవిత,కళాశాల ప్రధానాచార్యులు వినోద్ కుమార్,కళాశాల సిబ్బంది విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న విద్యా వ్యవస్థ మారడం లేదు

- గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ వంగ సంజీవ రెడ్డి
- ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ ప్రశాంతం
- ప్రభుత్వ బడులను మెరుగుపరుస్తామని చెబుతున్నా, కనీస వసతుల కొరత
- ప్రైవేటు బడుల్లో ఫీజుల, పుస్తకాల వ్యాపారాన్ని నియంత్రించాలి

ఇబ్రహీంపట్నం, జూన్ 26 (ప్రజాజ్యోతి): ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లెక్కకు మించి లక్షల ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారానికి పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ వంగ సంజీవ రెడ్డి అన్నారు. ఏబీవిపి పాఠశాలల బంద్ కు పిలుపులో భాగంగా బుధవారం యాచారం, ఇబ్రహీంపట్నం, మంచాల్, బొంగులూరు ప్రాంతాల్లో ఆ నాయకులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహించారు. సంజీవ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని పాఠశాలలు ప్రారంభమై 15 రోజులైనా ఇప్పటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించకపోవడం సిగ్గు చేటని ప్రభుత్వాలు మారుతున్న విద్యావ్యవస్థ మారడం లేదని అన్నారు. మరోపక్క పక్కాగా ప్రభుత్వ బడులను మెరుగుపరుస్తామని చెబుతున్నా కనీస, మౌలిక



వసతుల కల్పనతో పాటు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు బడుల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేరుతో కొనసాగుతున్న వ్యాపారాన్ని అరికట్టాలన్నారు. ఒక్కో ఎంఈవో నాలుగేసి మండలాలు ఇన్చార్జులుగా ఉన్నారని వారు ఏ మండలంలో సరైన విధులు నిర్వహించడం లేదని ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో పాటు, ఇతర బోధనేతర సిబ్బంది నియామక ప్రక్రియను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగోని. శివ కృష్ణ, జగదీష్, మించ సందీప్, నగర కార్యదర్శి మహేందర్,పవన్, రవితేజ,గణేష్, శ్రీకాంత,రాఘవ్,కార్తీక్, ప్రశాంత్,మనీ,గణేష్,ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమంత్ రెడ్డి చైర్మన్ అయ్యేందుకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్**
**ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి**

**ఇబ్రహీంపట్నం, జూన్ 26 (ప్రజాజ్యోతి):** మంచాల మండల ప్రాథమిక వ్యవసాయ సొసైటీ బ్యాంకు చైర్మన్ గా వెదిరే హనుమంతు రెడ్డి అయ్యేందుకు సహకరించిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధగోని



జంగయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. జంగయ్య గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గత పదేళ్లుగా అధికారంలో లేకపోయినా హనుమంతు రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా కొనసాగుతూనే ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి వెన్నంటుగా నమ్మిన బంటుగా ఉంటూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొన్న ఆయనను గుర్తించి చైర్మన్ అయ్యేందుకు సహకరించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేగా మల్రెడ్డి రంగారెడ్డి గెలుపొందాక నియోజకవర్గంలో విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ఓ వైపు నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటూనే మరోవైపు నిత్యం ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యేకు మంత్రి పదవి కేటాయించడం ద్వారా నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న సీనియర్ నాయకులతో పార్టీ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ నాయక్, మురళి, యాదగిరి, పాండు తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

## మత్తుతో జీవితాలు చిత్తు యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్26:** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా నాయక్ ఐ ఏ ఎస్ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం





పురస్కరించుకుని బుధవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి సత్యనారాయణ చౌరస్తా, సావర్కర్ చౌరస్తా మీదుగా ఎస్పీ కార్యాలయం వరకు మాదకద్రవ్యాలు నిరోధం(సే నో టు డ్రగ్స్) అనే అంశంపై విద్యార్థులుతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలతో జరిగే నష్టాలను వివరించారు. ఒక్క రోజు ర్యాలీ నిర్వహించి మరిచి పోకుండా మాదక ద్రవ్యాల నిర్మూలనకు నడుం బిగించాలని కోరారు. చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రమశిక్షణతో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలు మనుషుల ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తున్నాయని ఎంతోమంది జీవితాలు మధ్యాంతరంగా ముగిసిపోతున్నాయని వాటిని పూర్తిగా అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చెడు వ్యాసన్యాలకు బానిసైతే వారి కుటుంబాలు చిన్నా భిన్నం కాక తప్పదని అని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి పెద్దఎత్తున విద్యార్థులకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని మరియు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. సమాజంలో ప్రభుత్వం నిషేధించిన కొన్ని రకాల మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని మరియు నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దాని నుండి ఆదిలోనే తుంచి వేయాలని కోరారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల యొక్క సమాచారాని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే సెల్ %చీశీ%. 8712671111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, కోకెన్ లాంటి మత్తు పదార్థాలు విక్రయించిన వారికి కఠిన శిక్షలు తప్పవు అని ఎస్పీ గారు హెచ్చరించారు. అవి నిర్మూలించాలంటే ప్రజలు యువత పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం ప్రచార పోస్టర్లను జిల్లా అధికారులతో కలిసి వారు విడుదల చేశారు. అలాగే మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగం పై జరుగుతున్న పోరాటం లో క్రియాశీల భాగస్వామిని అవుతానని,డిగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురుంచి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ భారిన పడకుండా కృషి చేస్తానని,డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ కు తెలియచేస్తానని,డ్రగ్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని,డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. చివరగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవ%శీ% సందర్భంగా డ్రగ్స్ వాడకానికి వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ,ఇతర జిల్లా అధికారులు సంతకాల సేకరణ చేపట్టారు. ఈ అవగాహన ర్యాలీల్లో నారాయణపేట జిల్లాలోని అధికారులు ఆర్డీవో మధుమోహన్, డీఎస్పీ నల్లపు లింగయ్య,డి ఎం హెచ్ ఓ సౌభాగ్య లక్ష్మి, డి డబ్ల్యు ఓ నర్సింగరావు, డిఆర్డిఓ రాజేశ్వరి, జి సి డి వో పద్మనలిని, డిపిఆర్ఓ ఎంఎ రషీద్, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి సోమ నర్సయ్య, టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు,యువత తది తరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- కార్మికులకు గుర్తింపు కార్డులు, ప్రతినెల సబ్బులు, నూనెలు ఇవ్వని పంచాయతీ కార్యదర్శులపై చర్యలకు డిమాండ్
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

**చేవెళ్ల జూన్ 26(ప్రజా జ్యోతి):** తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు




చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో సాయిరాం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికులకు సమయానికి జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా జూన్ మాసం పిల్లల చదువులు పుస్తకాలు కుటుంబ నిర్వహణ ఇలా అనేక ఖర్చులు ఉన్నాయని ప్రభుత్వం మాత్రం వారికి సమయానికి వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు 51 జీవో ప్రకారం 9,500 వేతనం, గుర్తింపు కార్డులు, సబ్బులు, నూనెలు ఇవ్వని పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం 26000 నిర్ణయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రత్నం చేవెళ్ల మండల అధ్యక్షులు నరసింహ మొయినాబాద్ మండల అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ షాబాద్ మండల అధ్యక్షులు సత్తయ్య ఉపాధ్యక్షులు నరసింహ సుధాకర్ మహిళా కన్వీనర్ కవిత, ఉమా భాస్కర్ యాదయ్య చిట్టి అర్జున్ గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు



## 30 న అంబేద్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేద్దాం



**పరిగి, జూన్ 26 : (ప్రజా జ్యోతి)** పరిగిలో పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర దోమ మండలం బ్రాహ్మణ పల్లి గ్రామంలో జూన్ 30 న నిర్వహించబడే అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ ను ఆవిష్కరించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ పరిగి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నాయకులు పార్టీలకు అతీతంగా విగ్రహావిష్కరణలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వెంకటయ్య, జాక్ రవీ, ఎర్రగడ్డ పల్లి గోపాల్, గోవింద్, వెంకట్ రెడ్డి, సురేష్, ఉపాధ్యాయులు జపర్ పల్లి వెంకటయ్య, ఆనంతయ్య, మంచనపల్లి శ్రీనివాస్, నర్సిముల, వెంకటయ్య, వివిధ సంఘాల నాయకులు గ్రామంలో అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## విధ్యార్థులకు నోట్ బుక్స్ అందజేత

### – కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



**దోమ జూన్ 26 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఒక సంవత్సరమునకు అవసరమయ్యే నోట్ బుక్స్ మరియు ఇతర వస్తువులను ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందజేసి, విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమేష్ యాదవ్,దోమ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయుడు ఆంజనేయులు గౌడ్, వెంకటేష్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు నిర్మల, మాజీ వార్డ్ మెంబర్ రమేష్, మోత్కూర్ గ్రామస్తులు సుజాత, మాణెమ్మ, లింగయ్య, వెంకటయ్య, పాఠశాల యాజమాన్యం మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల ఎంపికల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి జూన్ 26(ప్రజా జ్యోతి):** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో (హకీంపేట ,కరీంనగర్ ,అదిలాబాద్ )సంబంధించి . 4 గవ తరగతి లో ప్రవేశాల కొరకు మండల ,జిల్లా పాటు రాష్ట్ర స్థాయి-ంలో బాల బాలికల ఎంపికలకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విడుదల చేశారు. వికారాబాద్ జిల్లా లో ఉండే బాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. పోస్టర్ విడుదల కార్యక్రమం లో జిల్లా య-ంవజన క్రీడల శాఖ అధికారి కే. హనుమంతరావు, డిపిఆర్ఓ చెన్నమ్మ, మత్స్య శాఖ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ జన్మదిన వేడుకలు

### – శుభాకాంక్షలు తెలియజేసిన జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**బషీరాబాద్ జూన్ 26 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజు రైస్ మిల్ నందు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది, జన్మదిన వేడుకలకు వికారాబాద్ జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి,పాల్గొని సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులు,రాజకీయ నాయకులు, శాలువా పూలమాలతో, బోకెలతో ఘనంగా సన్మానించారు, నా జన్మదిన వేడుకలకు హాజరైన జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటిసి,ఎంపిటిసిలు, అధికారులు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్న వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్, సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, వివిధ గ్రామ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

## రేపు కెరెల్లి సత్యసాయి సెంటర్లో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 26(ప్రజా జ్యోతి):** రేపు 28 జూన్ 2024 నాడు కేరెల్లి సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం వద్ద ఎం ఎన్ జె క్యాన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో ఉచితంగా "క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు" నిర్వహించడం జరుగుతుందని సత్యసాయి సేవా సంస్థల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతోపాటు, కెరెల్లి కన్వీనర్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మధ్యకాలంలో ఎంతోమందికి క్యాన్సర్ ఉన్నా కూడా 4వ స్టేజి వరకు తెలియకుండా అనారోగ్యానికి గురి అవుతూ కొన్ని రోజుల్లోనే చనిపోతున్నారని. మనకు లేకపోయినా ముందే పరీక్షలు చేసుకోవడం వల్ల ఒకవేళ కేన్సర్ వుంటే ఎమ్ ఎన్ జె హాస్పిటల్ వారిచే ఉచితంగా ట్రీట్మెంట్ వుంటుందన్నారు. ఒక్కొక్క టెస్ట్ కి సుమారుగా 5నుండి 6 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని అలాంటిది సత్యసాయి సేవా సంస్థల ద్వారా ఎమ్ ఎన్ జె వారు ఉచితంగా చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్క మహిళ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రకటనలో కోరారు.

## సాధారణ సర్వసభ సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి

### – ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**బషీరాబాద్ జూన్ 26 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజు ఎంపీడీవో కార్యాలయంలో సాధారణ సర్వసభ సమావేశనికి ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి వికారాబాద్ జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు, పలు శాఖలకు సంబంధించిన అధికారులు ఎజెండాను చదివి వినిపించారు, ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బషీరాబాద్, నవల్గా ఆరోగ్య కేంద్రాల్లో స్టాఫ్ నర్స్ లేరని డాక్టర్స్ తెలపడంతో డిఎంహెచ్ ఓ, కమిషనర్ తో మాట్లాడి రిక్రూమెంట్ చేయిస్తానని అన్నారు,మండలం జూనియర్ కళాశాల లేకపోవడం తో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విద్య సంవత్సరం నుంచి ఇక్కడ నూతన జూనియర్ కళాశాల అకాడమిక్ ఇయర్ ప్రారంభించడం జరిగిందని కళాశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి పర్చాలని ఉద్దేశంతో గత వారం రోజుల క్రితమే ఉన్నత విద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గారిని కలిసి కళాశాలకు పూర్తి స్థాయిలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, అలాగే అధునాతన హంగులతో కూడిన భవనం మంజూరు చేయాలని కోరడం జరిగిందని అన్నారు, బషీరాబాద్ మండల కేంద్రము లోని బాలికల పాఠశాలకు సైన్స్ ల్యాబ్ మరియు అదనపు తరగతుల నిర్మణనికై ఇప్పటికే 27 లక్షల రూపాయలు మంజూరైనవని త్వరలోనే మండల్ హెడ్ క్వార్టర్ తో పాటు అన్ని గ్రామాల్లో కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తామని అన్నారు,గత ప్రభుత్వం రైతులను మెసం చేసి అప్పులపాలు చేసి వడ్డీ భారంతో రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు కావున మన ప్రభుత్వంలో అతి త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేస్తామని అన్నారు. మహిళ సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో పని చేస్తుందని స్కూల్స్ ప్రారంభంలోనే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఘనత మన ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బషీరాబాద్ మండలానికి జెడ్పినిధులు 11 కోట్లు నిధులు ఇవ్వడం జరిగింది, మారుమూల ప్రాంతం కర్ణాటక సరిహద్దు కాబట్టి ఎంతో అభివృద్ధి చేశామని మాటలు మాట్లాడడం ఎవరైనా సరే తెలుసుకొని మాట్లాడడం మంచిది ఎవరైనా అభివృద్ధి నిదర్శనం నిరంతరం ప్రక్రియ ఎవరైనా చేయొచ్చు పేద ప్రజలకు అండగా ఉండి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసినందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు, ఈ ప్రాంత రిపోర్టర్స్ కూడా అభివృద్ధికి చాలా సహకరించారని, మన జిల్లా ముఖ్యమంత్రి కాబట్టి మన జిల్లాను ఎంతో అభివృద్ధి చేస్తాడని గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ అన్నది దళిత బంద్ అన్నది అందరికీ ఇవ్వలేకపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అవుతుంది కానీ ప్రభుత్వం ఏం చేయలేకపోతుందని బదలం చేయడం జరుగుతుంది ఆ విధంగా ఎవరు మాట్లాడొద్దని అన్నారు. మన జిల్లా ముఖ్యమంత్రి కాబట్టి వడ్డించే వాళ్ళు మన వాళు ్ళ కాబట్టి మన జిల్లా అభివృద్ధి అవుతుందని పేర్కొన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది, ఎంపీపీ జడ్పీటిసి ఎంపిటిసి పదవీకాలం ముగియడంతో వారికి ఘనంగా సన్మానించి మెమొంటును అందించారు,ఈ కార్యక్రమం , ఎంపిపి కరుణ అజయ్ ప్రసాద్, జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో రాఘువులు, ఎమ్మార్వో వెంకటయ్య, ఏపీఎం రమేష్, సొసైటీచైర్మన్ వెంకటరామిరెడ్డి, వైస్ ఎంపీపీ జడల అన్నపూర్ణ, షేర్ ఖాన్, ఆరే రాకేష్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ రమేష్ కుమార్

**బషీరాబాద్ జూన్ 26 ప్రజా జ్యోతి** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజు విశ్వాసనీయ సమాచారం మేరకు బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామ శివారిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని ట్రాక్టర్ యజమాని శామప్పపై కేసు నమోదు చేశామని అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు.



# చత్రపతి సాహు మహారాజు గారి 150 వ ఘనంగా జయంతి

– సాహు మహారాజ్ ఆశయాలను సాధించే దిశాగా పోరాటం చేద్దాం

– భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్



**పరిగి, జూన్ 26 : (ప్రజా జ్యోతి)** పట్టణ కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహు మహారాజు 150 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో బ్రాహ్మణులు రాసిన "మనుధర్మశాస్త్రం" ఈ దేశం లోని మెజారిటీ ప్రజలను శూద్రులుగా, అతిశూద్రులుగా, అంటరానివారిగా ముద్రవేసి దేశంలో సగభాగం వున్న స్త్రీలను బానిసలు చేసి విద్య, వైద్యం, ఉద్యోగం, అధికారంతో పాటు కనీస మానవ హక్కులన్నింటిని నిషేధించిందిన అన్నారు. వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థను తయారుచేసి ఈ సమాజాన్ని 6748 కులాలుగా విభజించింద ఇలాంటి పరిస్థితిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ మరియు మహాత్మా పూలే వారసునిగా అవతరించి మహారాష్ట్రలోని కొల్హాపూర్ సంస్థానంలో మొట్టమొదటిసారిగా గణతంత్ర ప్రజాస్వామిక వ్యవస్థకు, ప్రాతినిధ్య భాగస్వామ్యానికి చట్టం చేసి మహామహుడు ఛత్రపతి సాహూజి మహారాజ్ పునాదులు వేశారు అని అన్నారు. ప్రతి గ్రామంలో అంటరాని కులాలకు శూద్ర అతిశూద్ర కులాలకు అలాగే అన్ని మతాలకు అతీతంగా ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేశారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు విద్య నేర్పించి, పక్క పాఠశాలల భవనాలను నిర్మించి ముస్లింలకు వారి మాతృభాషలో విద్యాభ్యాసం చెప్పించారని తెలిపారు. 1918లో పటేల్ – పట్వారీ(కులకర్ణి) వ్యవస్థను రద్దు చేసిన ఘనుడు రాజర్షి ఛత్రపతి సాహు మహారాజ్ అని కొనియాడారు. జులై 26,1902లోనే మొట్టమొదటి సారిగా దేశ ప్రజలకు 50శాతం రిజర్వేషన్ లు అమలు చేసి భారత సామాజిక చరిత్రలో చరిత్రను సృష్టించారని కొనియాడారు. అందు వలన జులై 26వ తేదిని మనం దేశవ్యాప్తంగా రిజర్వేషన్ డే గా నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. మనువాద బ్రాహ్మన రాజ్యాంగం మనుస్మృతి మన ప్రజలకు విద్యా , ఉద్యోగ మరియు అధికారంలో భాగస్వామ్యం నిరాకరించిందని, ఛత్రపతి సాహుమహారాజ్ తన కొల్హాపూర్ సంస్థానంలో అన్ని పీడిత కులాలకు అంటరాని కులాలకు తమతమ జనాభా దామాషా ప్రకారం విద్యా,ఉద్యోగ మరియు అధికారంలో భాగస్వామ్యం వుండాలని తాపత్రయ పడీ బ్రాహ్మణులు మనకు ప్రాతినిధ్య భాగస్వామ్యాన్ని ఎంత వ్యతిరేకించిన వినకుండా పీడిత కులాల ప్రజలకు, మత మైనారిటీలకు రిజర్వేషన్ లు కలిపించారని, సాహు మహారాజ్ ఆశయాలను సాధించే దిశా గా పోరాటం చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, వెంకటయ్య, వికారాబాద్ జిల్లా జేఏసీ నాయకులు ముకుంద నాగేశ్వర్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్, సిఐటియు జిల్లా నాయకులు బూస చంద్రయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు సాలేటి వెంకట్, రఘురాం, తదితర ప్రజా సంఘాలు మరియు వివిధ పార్టీల పాల్గొన్నారు.

# డ్యూరెక్స్ వినియోగదారులు పెరిగినట్లు గ్లోబల్ సర్వే వెల్లడి



**హైదరాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి) :** డ్యూరెక్స్ సరికొత్త గ్లోబల్ సర్వే ప్రకారం భారత దేశంలో డ్యూరెక్స్ ను వినియోగించే ప్రజల శాతం 2006 నుండి 37 శాతంకి అనగా 2024కి 59 శాతానికి పెరిగిందిని డ్యూరెక్స్ ఇంటిమేట్ వెల్ నెస్ గ్లోబల్ కాటగిరి డైరెక్టర్ బెన్ విల్సన్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డ్యూరెక్స్ ప్రతి ఏడాది అంతర్జాతీయంగా 2 బిలియన్ సందర్భాల్లో ఉంటోందన్నారు. గత రెండు దశాబ్దాలుగా, ప్రపంచ వ్యాప్తంగా 118,000కి పైగా ప్రజలు దీని అంతర్జాతీయ సర్వేలో పాల్గొన్నాట్లు చెప్పారు. సరికొత్త 2024 ఎడిషన్ 36 దేశాల్లో నిర్వహించబడిందని తెలిపారు. డ్యూరెక్స్ 95వ వార్షికోత్సవం సందర్భంగా ప్రపంచంలో అత్యంత సమగ్రమైన ఆరోగ్యం, సంక్షేమం సర్వే యొక్క నాలుగవ ఎడిషన్ కనుగొందని తెలిపారు.

# ఎస్‌పిఎన్‌ఐ ఎండీ, సీఈఓగా గౌరవ్ బెనర్జీ



**హైదరాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి) :** ఎంటర్టైన్మెంట్ పరిశ్రమలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న సోనీ పిక్చర్స్ నెట్వర్క్స్ ఇండియా(ఎస్.పి.ఎన్.ఐ) నూతన ఎండీ, సిఇఒగా గౌరవ్ బెనర్జీని నియమిస్తున్నట్లు ఎస్పిఎన్ఐ ప్రతినిధులు బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఎన్.పి.సింగ్ స్థానంలో గౌరవ్ బెనర్జీ 25 ఏళ్ల పాలనలో ఎస్పీఎన్ఐని అపూర్వ శిఖరాలకు తీసుకెళ్లారని తెలిపారు. ఎన్.పి.సింగ్ యొక్క అసాధారణ నాయకత్వంలో, ఎస్.పి.ఎన్.ఐ వినోద పరిశ్రమలో అద్భుతమైన విజయాన్ని, సృజనాత్మకతను సాధించిందన్నారు. గౌరవ్ బెనర్జీ మాట్లాడుతూ ఎస్పీఎన్ఐలో ఎండి, సిఇఒ పాత్రను స్వీకరించడం గౌరవంగా ఉందన్నారు. ప్రతిభావంతులైన బృందాలకు నాయకత్వం వహించడానికి ఉత్సాహంగా ఉన్నానని పేర్కొన్నారు. వినోదంలో కొత్త బెంచ్ మార్క్ లను సెట్ చేసి ప్రేక్షకులు, భాగస్వాములకు అసాధారణ విలువను అందిస్తామన్నారు.

# కొత్తూర్ పశు వైద్యశాలకు కుర్చీలు విరాళం..!

– కౌన్సిలర్ మాదరం నరసింహ

**నందిగామ, జూన్ 26(ప్రజాజ్యోతి):** కొత్తూర్ మున్సిపల్ పరిధిలోని పశువైద్యశాలకు కౌన్సిలర్ మాదరం నరసింహ తన సొంత ఖర్చుతో కుర్చీలు అందచేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ అనురాధ, కృష్ణ గౌడ్, వెంకటేష్, జనార్ధన్, వీరమోని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బీజేఆర్ నగర్ బస్తీ దవాఖానాను పరిశీలించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి, జూన్ 26, (ప్రజాజ్యోతి):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ బస్తీ దవాఖానను బుధవారం స్థానిక కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ పరిశీలించారు. ఈ దవాఖానలో కొద్ది రోజుల నుండి డాక్టర్లు ఎవరూ అందుబాటులో లేక పోవడానికి కారణమేమిటి అని కార్పొరేటర్, డాక్టర్ కపూర్ ను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. దీనికి స్పందించిన డాక్టర్ కపూర్ మాట్లాడుతూ.. రేపటి నుండి బస్తీ దావాఖానలో సంబంధించిన డాక్టర్, నర్స్, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రకాష్, బాబు, సత్యనారాయణ, కిషోర్, తో పాటు స్థానికులు పలువురు పాల్గొన్నారు.

# రహదారులతోనే గ్రామాల అభివృద్ధి..!

– రోడ్డు విస్తరణ పనులకు అందరూ సహకరించాలి

– షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ, జూన్ 26 (ప్రజాజ్యోతి):** రహదారులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం కొత్తూర్ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ ఏర్పాటు కోసం పైపులు వేయడానికి దుకాణదారులు, వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. రోడ్డు విస్తరణ జరిగితే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రోడ్డు విస్తరణ పనులకు అందరి సహకారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ గౌడ్, మాజీ సర్పంచ్లు సుదర్శన్ గౌడ్, జగన్, దామోదర్ ముదిరాజ్, హరినాథ్ రెడ్డి, గోపాల్, చిలకమర్రి నరసింహ, రాజు, జంగ నరసింహ, తుప్పర రవి, మహేష్ గౌడ్, సురేందర్, గోవింద్ నాయక్, జనార్దన్ చారి, బాలరాజు, నరసింహ, వీఆర్వో హేమంత్, జగదీష్, తేజ సాయి తదితరులు పాల్గొన్నారు.



## వీలైనంత త్వరగా ఆర్ కే పురంలో

## సమాంతర రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపట్టాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**నేరేడ్ మెట్, జూన్ 26, (ప్రజాజ్యోతి):** వీలైనంత త్వరగా ఆర్.కే పురం ఫ్లైఓవర్ మరమ్మతులు, సమాంతరంగా మరో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపట్టలాని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, రైల్వే అధికారులకు సూచించారు. బుధవారం ఆయన, నేరేడ్ మెట్ డివిజన్ లోని ఆర్.కే పురం ఫ్లైఓవర్ వద్ద రైల్వే, జిహెచ్ఎంసి అధికారుల తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైల్వే అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు సమన్వయం చేసుకొని ఫ్లైఓవర్ మరమ్మతులు, సమాంతర మరో ఫ్లైఓవర్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ పనులు వీలైనంత త్వరగా మొదలయ్యేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారి ఏడీఈఎన్ సుధాకర్, జిహెచ్ఎంసి ఈఈ (ప్రాజెక్ట్స్ ) రాజు, డీఈరేణుక, స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి. కె హనుమంతరావు, రావుల అంజయ్య, చిందం శ్రీనివాస్, మేకల రాము యాదవ్, వెంకన్న, శోభ రాణి, రమాదేవి, శ్యామ్, పాపి రెడ్డి, సర్వేశ్ యాదవ్, జె.కె సాయి, శివ, బాలకృష్ణ, శంకర్ రావు, నరేష్, రాజేష్, రవీంద్ర, నవీన్, వడ్డార రాజు, కార్యకర్తలు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా భవన్‌లో 'రుణ మేళా'





**మల్కాజిగిరి, జూన్ 26, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి చౌరస్తాలోని ఇందిరా మహిళా భవన్ లో బుధవారం డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో రు-ణమేళా కార్యక్రమం నిర్వహించారు. స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా వారి సౌజన్యంతో ముద్ర లోన్స్, ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ గారంటీ ప్రోగ్రాం, ప్రధాన మంత్రి వీధి వ్యాపారుల ఆత్మ నిర్భర్ నిధి తదితర రుణాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా ప్రతినిధులు హరినాథ్, డేవిడ్ పాల్గొని రుణాలు కావాలనుకున్న వారికీ ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి, ఏ డాక్యుమెంట్లు కావాలి తదితర విషయాలను వివరించారు. డాక్యుమెంట్లు తెచ్చుకున్న వారికీ తప్పకుండా రుణాలు ఇస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్పీలు బాలత్రిపుర సుందరి, సరిత, శ్రావణి, హేమలత, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ అజయ్, పెద్ద ఎత్తున స్థానిక మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి,జూన్ 26, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బుధవారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఎర్రవల్లి ఫాంహౌస్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం కేసీఆర్, పార్టీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశానికి హాజరు కాలేక పోవడంతో నేడు ఆయనను కలుసుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. కేసీఆర్ ను కలిసిన వారిలో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

– కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి





**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 26** యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కౌడిపల్లి లో విద్యార్థిని విద్యార్థులతో ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించి అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే దుష్ఫలితాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులు చిన్నతనంలోనే బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి చదువుకున్న పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గుర్తుండేలా పేరు తీసుకురావాలన్నారు. కౌడిపల్లి మండలం రాయిలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# చేసిన సేవలు గుర్తింపునిస్తాయి

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** ప్రభుత్వ ఉద్యోగులకు విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయని మండల నోడల్ ఆఫీసర్ డి వెంకటేశం అన్నారు.. బుధవారం మండల పరిధిలోని చీలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసూరి రామచంద్ర చారి పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమేనని విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినప్పుడే జీవితానికి సార్ధకత ఏర్పడుతుందన్నారు.. విద్యార్థుల అభివృద్ధి ధేయంగా పనిచేసే ఉపాధ్యాయులకు చిరకాల గుర్తింపు లభిస్తుందన్నారు.. అనంతరం తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలలు శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పీజీహెచ్ఎంలు రాజేశ్వరరావు, సుభాష్, వేణు శంకర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నందయ్యగారి శ్రీనివాస్, మారుతీ సార్, గోపి ,ప్రసన్న తదితరులు ఉన్నారు.



# ఇంటర్నేషనల్ స్కూల్‌లో రాజ్కోట్ సద్గురు మహంత్ స్వామి ఆధ్యాత్మిక బోధన





**జహీరాబాద్, జూన్ 26( ప్రజా జ్యోతి న్యూస్ )** నాల్కల్ మండలం గణేష్ పూర్ లోని శ్రీ స్వామి నారాయణ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ముఖ్యఅతిథిగా హాజరైన రాజ్కోట్ నుండి విచ్చేసిన సద్గురు మహంత్ స్వామి, శ్రీ దేవప్రసాద్ దాసిజీ స్వామి,పాల్గొని విద్యార్థులకు విద్యాతో పాటు ఆధ్యాత్మిక బోధన పై మాట్లాడుతూ మీయొక్క తల్లిదండ్రులని దైవంగా చూస్తూ మీ యొక్క భక్తిని చాటుకోవాలని గురువులను గౌరవిస్తూ సమాజంలో ఇటువంటి చెడు అలవాటులను బానిస కాకూడదని ఎవర్ని కూడా కించ పరిచే విధంగా చూడరాదని సమాజంలో సమానంగా కలసిపోవాలని తమ జ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి అనే స్వామీజీ తెలిపారు,శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్థాపించి 75 సంవత్సరాలతో పాటు భారత దేశం లో 50 కు పైగా గురుకుల్ పాఠశాల బ్రాంచిలు స్థాపించామని దేశంలోనే ఆదర్శనంగానే నిలిచామని గురుకుల్ పాఠశాల లక్ష్యం విద్యార్థి తమ జీవితంలో మంచి జ్ఞానంతో పాటు భక్తిని చాటుతూ ముందుకు వెళ్లాలని అనేది మా ధ్యేయమని సద్గురు మహంత్ స్వామి అన్నారు. శ్రీ స్వామి నారాయణ గురుకుల్ ఇంటర్నేషనల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రుల కృషి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల్ పాఠశాల యాజమన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** ఏబీవీపీ పిలుపుమే-రకు పెద్ద శంకరంపేట్ లో విద్యాసంస్థలు ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలలు బంద్ నిర్వహించారు. ఏబీవీపీ పెద్ద శంకరపేట మండల కన్వీనర్ దినేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గత ప్రభుత్వాలలో ఎలాంటి సమస్య లు అయితే ఉన్నాయో అవే సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. పేద, మధ్యతరగతి గ్రామీణ విద్యార్థులు అనేక మంది ప్రభుత్వ పాఠశాలలో ఉన్నరని, పరిస్థితులకు భయపడి వారి తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ స్కూల్లో చది వించడానికి మొగ్గు చూపుతున్నారన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పోరేట్ పాఠశా లల కళాశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆందోళన వ్య క్తం చేశారు. దీంతో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రి నియామకం చేసి, గత ప్రభుత్వాల తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా ఉండాలని ఆయన సూచించారు. కావున ఈ రోజు బందుకు పిలుపునివ్వడం జరిగింది. పెద్ద శంకరంపేట మండలం పాఠశాల యాజమాన్యాలు సహకరించినందుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్,రమేష్,అనిల్ కన్న,సురేందర్,నవీన్,శివ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన ర్యాలీ

– యువత మత్తుకు బానిస కావొద్దు – ఎస్సై మహిపాల్ రెడ్డి




**శివ్వంపేట ప్రజా జ్యోతి జూన్ 26** యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని శివ్వంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి అన్నారు.శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించారు.శివ్వంపేట మండల పరిధిలోని ఏ గ్రామంలో అయినా డ్రగ్స్ గురించి సమాచారం తెలిస్తే పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం శివ్వంపేట మండల కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులతో ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు,మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే దుష్ఫలితాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థిని విద్యార్థులు చిన్నతనంలోనే బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి చదువుకున్న పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గుర్తుండేలా పేరు తీసుకురావాలన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బాలచంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల గురించి అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులదే ప్రధాన పాత్ర

– మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు – సీ ఐ రేణుక రెడ్డి





**శంకరంపేట ప్రజా జ్యోతి జూన్ 26** ఆంటీ డాగ్స్ డే సందర్భంగా మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని పోలీసులు మాదకద్రవ్యాల అక్రమ రవాణా వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అల్లాదుర్గ్ సి ఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ మదకద్రవ్యాలు వాడడం వల్ల మనిషి జీవితం చిన్న భిన్నం అవుతుందని కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. డ్రగ్స్ అమ్మకం కానీ కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తే అట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దడం కోసం ప్రతి ఒక్కరు బాధ్యత వహించాల్సి ఉంది. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీని నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎ స్సై శంకర్, అల్లాదుర్గ్ ఎ స్సై ప్రవీణ్ రెడ్డి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ అవినాష్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశం, రామకృష్ణ గౌడ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,మరియు విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యదేచ్ఛగా అర్ధరాత్రి మట్టి తవ్వకాలు

– నిబంధనలకు విరుద్ధంగా చెరువులో మట్టి తరలింపు



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 26** ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి తవ్వకాలు చేపడుతున్నారు,నర్సాపూర్ తూప్రాన్ హైవే కు పక్కన గల చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారులోని బాయన్న చెరువు నుండి బుధవారం అర్ధరాత్రి హిటాచి ద్వారా తవ్వకాలు చేపట్టి,ట్రాక్టర్లు టిప్పర్ ల ద్వారా గూడూరు సమీపంలో గల ఓ ప్రైవేటు వ్యక్తి భూమిలోకి మట్టిని తరలిస్తున్నారని,సంబంధిత అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు,ఈ విషయంపై సంబంధిత ఇరిగేషన్ అధికారిని సునీత ను వివరణ కోరగా,,,, ఎలాంటి అనుమతులు లేవు అని సిబ్బంది పంపించి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు,

# వెంటనే కాలువ మరమ్మత్తు చేపట్టి సాగుకు నీరు అందించండి

– ఎంపిటిసి జి బలరాం రెడ్డి

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 26 (ప్రజా జ్యోతి):** సంగంబండ రిజర్వాయర్ నుంచి లో లెవల్ లెఫ్ట్ కెనాల్ నుంచి సంగంబండ గ్రామ శివారులోని ఆయకట్టు భూములకు సాగునీరు అందించే పంట కాలువలో కంప చెట్లు పెరిగిపోయి రైతులకు సాగునీరు అందడం లేదని, తక్షణమే కంప చెట్లు తొలగించడంతో పాటు మరమ్మత్తులు చేపట్టి సాగు నీరందించాలని కాచ్ వార్ ఎంపిటిసి సభ్యులు జి.బలరాం రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో లెవల్ లెఫ్ట్ కెనాల్ కాలువను ఆయన రైతులతో పరిశీలించారు. సంగంబండ లో లెవల్ లెఫ్ట్ కెనాల్ దగ్గర బండను తొలగించామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ సాగునీరు అందించారో చెప్పాలన్నారు. నామమాత్రంగా పనులు చేయడంతో చివరి ఆయకట్టు భూములకు సాగునీరు పూర్తిగా అందడం లేదన్నారు. కొద్దిపాటి నీటిని విడుదల చేసి ప్రగల్భాలు పలకడం సరికాదన్నారు. తక్షణమే రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పంట కాలువ మరమ్మత్తు చేపట్టి ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.



# డ్వాక్రా మహిళలకు కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ శిక్షణ

**మహేశ్వరం, జూన్, 26, (ప్రజా జ్యోతి )** నాబార్డ్ వారి సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ శిక్షణ శిబిరంలో భాగంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుభాష్ మహేశ్వరం మండల కేంద్రం నాగారం గ్రామంలో అవగాహన సదస్సు బుధవారం రోజున మహేశ్వరం మండలం నాగారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించారు నాబార్డ్ వారి సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ శిక్షణ శిబిరంలో భాగంగా 9 వ రోజు తెలంగాణ గ్రామీణ బ్యాంకు నాగారం బ్రాంచ్ మేనేజర్ సుభాష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ స్వయం సహాక సంఘాల మహిళలకు లోను ఎలా తీసుకోవాలి ఎలా కట్టుకోవాలి వారు వ్యాపారం నిమిత్తమం వడ్డీ ఎలా ఉంటుందని బ్యాంకు లావాదేవీల గురించి వ్యాపార లోన్ల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మహిళలు అడిగిన ప్రశ్నలకు వారు సలహాలు సూచనలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నాగారం బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ నాగేష్,సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా, నాగారం గ్రామ మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్, కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ట్రైనింగ్ మాస్టర్ సబితా, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.



# విఓఏల, గౌరవ వేతనం పెంచాలి

– ఓఏల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్ 26:** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండలంలో 56 గ్రామ సంఘాలకు గాను 52 మంది వి ఓ ఏ లు గా ఎన్నో ఏళ్లుగా చాలి చాలని వేతనాలతో పనిచేస్తూ సేవలను కొనసాగిస్తున్నారు.ప్రతి గ్రామంలో మహిళలను చైతన్య పరుస్తూ,మహిళా సంగాలను ఏర్పాటు చేసి ప్రతి నెల సంగంలోని ప్రతి మహిళతో పొదుపు చేయించి ఇలా ఎన్నో పనులు చేస్తున్నా ప్రభుత్వాలు మారుతున్న మా బతుకులు మారడం లేదని బుధవారం రోజు ఏ పీ యం నారాయణకు వేతనాలు పెంచాలని వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వి ఓ ఏ ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్,గోవిందు,పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.

# సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్

– నెంబర్ ప్లేట్‌లేని వాహనాలపై సీఐ చంద్రశేఖర్ స్పెషల్ డ్రైవ్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 26 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై సిఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనాలను సీజ్ చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో సిఐ చంద్రశేఖర్,ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి పోలీస్ సిబ్బందితో నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాల తనిఖీలలో సరైన పత్రాలు లేని వాహనాలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. పట్టుకున్న 12 వాహనాలకు సరైన పత్రాలు మరియు నెంబరు ప్రయత్నం లేకపోవడంతో వాహనాలను సీజ్ చేసినట్లు సిఐ చంద్రశేఖర్ తెలిపారు. సరైన పత్రాలు లేని వాహనాలను మరియు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలపై తిరిగితే ముఖ్యంగా మైనర్ పిల్లలకు బైకులను ఇచ్చి రోడ్లపై పంపిస్తే కఠిన చర్యలు తీసుకోబడును సీఐ చంద్రశేఖర్ తెలిపారు. ఇట్టి స్పెషల్ డ్రైవ్ లో సిఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డితో పాటు హెడ్ కానిస్టేబుల్ తిరుపతయ్య, కానిస్టేబుల్ అశోక్ కుమార్, శ్రీకాంత్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

– వర్షాకాలంలో సమస్యలు లేకుండా చూడాలి

– ఎమ్మెల్యే డా ఊచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి) 26 జూన్:-** పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి తో కలిసి మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్,ఇంజనీరింగ్,డెవెలప్మెంట్ తదితర విషయాలపై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో పట్టణంలో ఎలాంటి సమస్యలు తప్పకుండా చూడాలని,అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ,రోడ్ల మరమ్మత్తులు,ఫుట్ పాత్ లలో ఎలాంటి సమస్యలు రాకూడదని,ఎక్కడైతే డ్రైనేజీలు ఉన్నాయో వాటిని తరచుగా శుభ్రం చేయించాలని,చెత్త సేకరణను ప్రతిరోజు నిర్వహించాలని అన్నారు.ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్యలు నిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, అధికారులు పాల్గొన్నారు.



# బ్లూమ్స్ స్కూల్‌ను ప్రారంభించిన డైరెక్టర్ సంజీవరెడ్డి








**గద్వాల్ (ప్రజా జ్యోతి ) జూన్ 26:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బెటర్ లైఫ్ మోడల్ స్కూల్ సారథ్యంలో నూతనంగా నిర్మించిన బెటర్ లైఫ్ బ్లూమ్స్ స్కూల్ ను పాఠశాల డైరెక్టర్ సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాలమైన తరగతి గదులతో పాటు చిన్నారులకు సులభ రీతిలో అర్థమయ్యేటట్లు నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనతి కాలంలోనే పాఠశాల విద్యాబోధనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆదరాభిమానాలు పొందడం వల్ల నిర్ణీత అడ్మిషన్లు స్వల్ప వ్యవధిలోనే పూర్తయ్యాయన్నారు.

# అయ్యా కమిషనర్ వెలగని లైట్లపై దృష్టి పెట్టండి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 26 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని 167 జాతీయ రహదారిపై మధ్యన డివైడర్ల పై ఉన్నటువంటి బటర్ ఫ్లై లైట్లు వెలగకపోవడంతో జాతీయ రహదారి అంధకారంగా మారుతుంది. జాతీయ రహదారిపై ఉన్న లైట్లు వెలగకపోవడంతో రోడ్డుపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ద్విచక్ర వాహనదారులు ఎదురుగా వచ్చే భారీ వాహనాలు కనిపించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావున మున్సిపల్ కమిషనర్ వెలగని బటర్ఫ్లై లైట్లపై దృష్టి పెట్టి వెంటనే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. జాతీయ రహదారి పక్కన ఉన్న దుకాణాల ముందు ఉన్న లైట్లు వెలగకపోతే జాతీయ రహదారిపై అంతా చిమ్మ చీకటి అని వెలగని బటర్ ఫ్లై లైట్ల సమస్యను ఎన్నోసార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తూ వదిలేస్తున్నారని ఇప్పటికైనా పై అధికారులైన మున్సిపల్ కమిషనర్ 167 జాతీయ రహదారిపై ఉన్నటువంటి మెలిగి వెలగలేకపోతున్న బటర్ ఫ్లై లైట్లు దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించాలని ప్రజల కోరారు.

## మహిళలు స్వయంశక్తితో ఎదిగి సమాజానికి సేవలు అందించాలి

– మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి




**శామీర్ పేట్ జూన్ 26 (ప్రజాజ్యోతి)** మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదిగి కుటుంబంతో పాటు, సమాజానికి సేవలు అందించాలనీ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం శామీర్ పేట్ మండలం లాల్ గడి మలక్ పేట్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళాలు స్వశక్తి తో ఆర్థికంగా ఎదగాలని ఎస్సీ కార్పొరేషన్ మరియు ప్రో ఫ్యాషన్, అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాల్ గడి మలక్పేట్ గ్రామానికి చెందిన 70మంది మహిళలకు దాదాపు 3నెలలు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టుమిషన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %ా % మహిళలు స్వయం కృషితో తమ కాళ్ళపై తాము నిలబడి ఆర్థికంగా ఎదిగి ఇతరులకు ఉపాది కల్పించే దిశగా అడుగులు వేయాలన్నారు. మహిళలు ఉన్నతమైన లక్ష్యం వైపు దృష్టి సారించాలనీ, నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా వ్యాపార, ఉద్యోగాల్లో సత్తా చాటుతున్నట్లు తెలిపారు. చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురు చూడకుండా స్వయంగా ఉపాధి కల్పించుకునే దిశగా అడుగులు వేయాలన్నారు. కుట్టు మిషన్ రంగంలో మహిళలు తమకున్న నైపుణ్యాన్ని జోడించి సరికొత్త అల్లికలు, డిజైన్‌లపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ ఎంపీపీ ఎల్లుబాయి బాబు, జడ్పీటీసి అనితా లాలయ్య, ఎంపీటీసీ ఇందిరా రాజిరెడ్డి, ఎంపీడీవో మమతా బాయ్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ప్రోఫేసన్ డైరెక్టర్ ఉషా, అభయ ఫౌండేషన్ ఎన్జీవో సెక్రటరి సుచిత్ర రెడ్డి, పలు గ్రామాల మాజీ సర్పంచ్ లు, కో ఆప్షన్ సభ్యులు, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గొలుసు దొంగతనాన్ని ఛేదించిన పోలీసులు





**కేశంపేటలిజూన్ 26 ప్రజా జ్యోతి** వ్యవసాయ పొలంలో పశువులు మేపుకుంటున్న మహిళ మెడలో ఈ నెల 19వ తేదీన బైక్ పై వచ్చి గొలుసు చోరీచేసిన దొంగలను . చాలెంజిగా తీసుకున్న కేశంపేట పోలీసులు మండలంలోని లేమామిడి గ్రామానికి చెందిన ఏరువ జయమ్మ తన పొలం వద్ద ఆవులని మేపుచుండగా గుర్తుతెలియని వ్యక్తులు వెనకాల నుండి వచ్చి ఆమె మెడలో నుంచి నాలుగు తులాల బంగారు పుస్తెలతాడుని దొంగిలించుకొని పారిపోయినారు. కేశంపేట పోలీసులు విచారణ చేపట్టి అట్టి గొలుసును దొంగతనం చేసిన వ్యక్తులు హైదరాబాద్ మైలార్ దేవ్ పల్లి కి చెందిన సోమ నరేష్ అతని భార్య బైండ్ల బిందుగా గుర్తించి వాళ్ళిద్దరిని బుధవారం అరెస్టు చేశారు. దొంగలించిన బంగారు పుస్తెల తాడును స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. గతంలో మైలార్ దేవి పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాళ్లు ఉంటున్న అద్దె ఇంట్లో బంగారు గాజులు దొంగతనం చేసి జైలుకు వెళ్లి వచ్చినట్టు తెలిపారు. చోరీ కేసును చెందించిన షాద్నగర్ రూరల్ %ఛఱ% సత్యనారాయణ, కేశంపేట %ఱ% లింగం మరియు సిబ్బంది ని ఏసీపీ, డీసీపీ అభినందించారు.

## చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను వెంటనే తొలగించాలి

– బస్తీలలో దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి

– కాలనీలలో దోమల వ్యాప్తికి వాకింగ్ నిర్వహణ చేపట్టాలి



**కూకట్‌పల్లి, జూన్ 26 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కాముని చెరువు, మైసమ్మ చెరువు, ముల్లకత్వ చెరువుల్లో కలుషిత జలాల వల్ల పేరుకు పోయిన గుర్రపుడెక్కతో విపరీతమైన దోమలతో పగలు రాత్రి తేడా లేకుండ వాటి బారిన పడి రోగాల పాలవుతున్న చెరువుల చుట్టు పక్కల ఉన్న 2572 కుటుంబాలు దాదాపు 10 వేలపై చిలుకు జనాభా కలిగిన రెయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్, 1290 కుటుంబాలు 4 వేల పైచిలుకు జనాభా, రెయిన్బో విస్టాస్ ఫేస్1 450 కుటుంబాలు దాదాపు 2 వేల జనాభా మరియు చుట్టుపక్కల కాలనీలైన సేవాలాల్ నగర్, రాఘవేంద్రనగర్, కైత్లాపూర్, మైస్టిక్ హిల్స్, సప్దార్ నగర్, ఆంజనేయ నగర్, గాయత్రినగర్ కాలనీల దోమల సమస్య కు మరియు కైత్లాపూర్, సేవాలాల్ నగర్ మధ్య ఉన్న ఇరుకైన రోడ్డు విస్తరణ కు నోచుకోక తద్వార నిత్యం విపరీతమైన ట్రాఫిక్ సమస్య కు పరిష్కారం చూపమని స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణరావును కలిసి వినతిపత్రం అందజేసిన రేయిన్బో విస్టాస్ అధ్యక్షులు బండి మధుసూదన రెడ్డి, రామిడి. ప్రమోద్ రెడ్డి, టి.రామ్ కిరణ్, పూసపాటి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసిన వారిని గుర్తించాలి: నామినేటెడ్ పోస్టులు కల్పించాలి

– తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ జనరల్ సెక్రెటరీ గొల్ల జాన్



**కూకట్ పల్లి, జూన్ 26 (ప్రజా జ్యోతి)** విద్యార్థి నేత తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ జనరల్ సెక్రటరీ గొల్ల జాన్ బుధవారం అఖిల భారత ఇంచార్జి కన్హయ్య కుమార్ జీ. జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి, జాతీయ కార్యాలయంలోని న్యూ ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ మరియ ఎంఎల్ సీ వెంకట్ బల్మూరి తెలంగాణ ఆఫీస్ బేరర్లతో కలిశారు. తదుపరి చేయవలసిన కార్యకలాపాల గురించి చర్చించారు. గత 10 సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన వారిని గుర్తించాలని, పనిచేవారికి నామేటెడ్ పోస్టలలో వసతి కల్పించాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాన్ని పాజ్ చేయాలని కూడా వారిని అభ్యర్థించారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇంటికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్



**కుత్బుల్లాపూర్ జూన్ 26(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంబీపూర్ లోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నివాసానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ వచ్చారు.. వారి తో పాటు ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్ , పాడి కౌశిక్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు గ్యాదరి బాలమల్లు , మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా వైస్ ఎంపీపీ జన్మదిన వేడుకలు



**శామీర్ పేట్, జూన్ 26, (ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మండలం వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు కొల్తూరు గ్రామ మాజీ సర్పంచ్ శిల్పా యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం అలియాబాద్ చౌరస్తాలోని పిస్తా హౌస్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొని, మంద శ్రీనివాస్ రెడ్డినీ శాలువతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, మండలం లో తిరుగులేని నేతగా ప్రజలందరి హృదయాల్లో చిరుస్తాయిగా ఉంటారని అన్నారు. ఆయన సేవలు పేద ప్రజలకు నిరంతరం కొనసాగాలని, రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టి , ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరారు.

# డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

– వివేకానంద జూనియర్ కళాశాలలో డ్రగ్స్ పై సదస్సు నిర్వహించిన సీఐ లక్ష్మారెడ్డి



**చేవెళ్ల జూన్ 26 (ప్రజా జ్యోతి):** వివేకానంద జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు వివేకనంద కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి, ఎస్ఐ ప్రదీప్ పాల్గొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం జరుపుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణా వల్ల జరిగే దుష్పరిణామాలను కార్యక్రమంలో తెలిపారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసలైతే దేశ పురోగతికి ఆర్థిక వ్యవస్థకు దేశ ప్రజల ఆరోగ్యానికి జరిగే కష్ట నష్టాలను విద్యార్థులకు తెలియజేశారు. మాదకద్రవ్యాల బారిన పడి యువత బంగారు భవితను నాశనం చేసుకోవద్దని డ్రగ్స్ ప్రభావంతో కుటుంబాలు చిన్నాభిన్నమైతాయని తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జూన్ 26(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ వివిధ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు, పలువురు కార్యకర్తలు తన నివాసం వద్ద కలిసి పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే, ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. పలువురు మాజీ ఎమ్మెల్యే పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్ ప్రశాంత్ గౌడ్ , మాజీ కౌన్సిలర్ ఐలయ్య , తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

– మాదకద్రవ్యాల నిర్మూళనకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
– కట్టడి చేసేందుకు జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్యూరో ఏర్పాటు

సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి :** డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. మంగళవారం అంతర్ జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు శాఖ, మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమశాఖల ఆద్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాను నిర్మూలించడానికి డీ-న్యాబ్ (జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్యూరో) ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లాలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ డ్రగ్స్ బారినపడి అనేక మంది విద్యార్థులు, యువత, తమ జీవితాలను కోల్పోయి, వారిని నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని , ఒక్కసారి డ్రగ్ కు అలవాటు పడిన వారు డ్రగ్ బానిసలుగా మారిపోయి




చచ్చేంతవరకు వదిలిపెట్టరన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకై విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, భాగస్వామ్యులు కావాలన్నారు. మీ చుట్టూ పరిసరాలలో ఎవరైనా డ్రగ్/గంజాయి, మరేయితర మాదకద్రవ్యాలను అయిన వినియోగిస్తున్నట్లు గుర్తించిన యెడల వెంటనే %ణ-చీూదీ% (జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్యూరో) టోల్ ఫ్రీ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో కలిసి గంజాయిని, మాదకద్రవ్యాల దుర్వినియోగ మరియు అక్రమ రవాణా నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ రమేష్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎక్సైజ్ కమిషనర్ నవీన్ చంద్ర, డీడబ్ల్యూఓ లలిత కుమారి, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ అల్లం రాజారెడ్డి, రత్నం వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తరలింపు.. టిప్పర్లను పట్టివేసిన పోలీసులు

– అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా మట్టి వ్యాపారం




**ఇబ్రహీంపట్నం, జూన్ 26 (ప్రజాజ్యోతి):** అనుమతులేవీ లేకుండా టిప్పర్ల ద్వారా భారీగా అక్రమంగా ఇష్టారాజ్యంగా మట్టి వ్యాపారం చేస్తూ సొమ్ము చేసుకుంటున్న యజమానుల టిప్పర్లను పోలీసులు పట్టుకొని మట్టితో సహా వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించి అక్కడినుంచి తహసిల్దార్ ముందు హాజరు పరిచారు. ఈనెల 25న రాత్రి మంగళ్పల్లి నుండి కొంగర వెళ్లే దారిలో కొందరు వ్యక్తులు టిప్పర్లలో అక్రమంగా మట్టిని తరలిస్తుండగా ఇబ్రహీంపట్నం పోలీసులు మంగళపల్లి ఎక్స్ రోడ్ వద్ద (టీఎస్ 15 యుడి 0360), (టీఎస్ 25 టీ 3559), (కేఏ 36 సి 3790), (టీఎస్ 05 యుఏ 1122) టిప్పర్లను నిలిపివేసి వ్యక్తులను పోలీసులు నిలిపి విచారించారు. టిప్పర్లలో మట్టిని ఎక్కడి నుంచి ఎక్కడి వరకు తరలిస్తున్నారో పోలీసులు అడిగి తెలుసుకోగా.. కొండమల్లేపల్లి నుంచి కొంగరకు మట్టిని తరలిస్తున్నట్లు చెప్పారని పోలీసులు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండానే టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టిని రైతుల అవసరాల సాకుతో ప్రైవేటు ప్రభుత్వ భూములను కొల్లగొట్టి తరలించుకుపోతున్నారని పెద్దల అండదండలతోనే అనుమతులేవి లేకుండానే అక్రమంగా ధనార్జనకు పాల్పడుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. పట్టుబడిన మట్టి టిప్పర్లను మట్టితో సహా పిఎస్ కు తరలించి అక్కడితో టిప్పర్లను తహసిల్దార్ ముందు హాజరు పరిచినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# అరెస్టులకు భయపడేది లేదు: శిల్పారెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో నేడు రాష్ట్ర సచివాలయం వద్ద బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మేకల శిల్పారెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న మహిళలపై, చిన్నారుల పై అత్యాచారాలను నిరసిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ ప్రదర్శన చేస్తున్న సందర్భంగా పోలీసులు అరెస్టు చేశారు అరెస్టులు చేసినంత మాత్రాన భయపడేది ఏమీ లేదని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# సరూర్నగర్‌లో ఘనంగా బొడ్రాయి పండుగ



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** సరూర్నగర్ లోని బొడ్రాయి వేడుకలు మూడవరోజు బోనాలు పండుగతో ఘనంగా నిర్వహించినారు . ఊరంతా పెద్దఎత్తున పాల్గొన్న ప్రజలు బొడ్రాయిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుమహేందర్ యాదవ్ మాట్లాడుతూ బొడ్రాయి రెండో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుటకు సంతోషించుచున్నామని అన్నారు ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ కాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్ రవి గౌడ్ సాయి వినోద్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రైతుల బ్యాంకు ఖాతాలను హోల్డ్ చేయడం దారుణం

– లీడ్ బ్యాంక్ జిల్లా కార్యాలయం ముందు సీపీఎం ఆందోళన

**సంగారెడ్డి : జూన్ 26(ప్రజా జ్యోతి )** రైతుల బ్యాంక్ ఖాతాలను హోల్డ్ చేయడం చాలా దారుణం అని, బ్యాంకు ఖాతాలకు పెట్టిన ఓల్డ్ ను వెంటనే ఎత్తివేసి రైతు ఇబ్బందులను తొలగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. బుధవారం సంగారెడ్డి జిల్లాలోని త్రినేత్ర కాంప్లెక్స్ లో గల లీడ్ బ్యాంకు జిల్లా ఆఫీసు ముందు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం బ్యాంక్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్యాంక్ లలో రైతులను ఇబ్బందులు పెట్టే విధంగా బ్యాంక్ అధికారులు వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ స్కీమ్ల నుండి బ్యాంకు ఖాతాల్లో పడిన డబ్బులను తీసుకోకుండా హోల్డ్ చేయడం దారుణమన్నారు. బ్యాంకు ఖాతాల్లో పడిన పీఎం కిసాన్, పంటలు అమ్మిన డబ్బులు, పెన్షన్లు సైతం తీసుకోకుండా బ్యాంకులు ఖాతాలను ఓల్డ్ చేశారని అన్నారు. అందోల్ నియోజకవర్గం వట్ పల్లి, మర్వెల్లీ బ్యాంకులో రైతు ఖాతాలకు పెట్టిన ఓల్డ్ లను తొలగించాలని వందలాదిమంది రైతులు బ్యాంకుల ముందు ఆందోళనకు దిగారన్నారు. అందోల్ నియోజకవర్గం వట్ పల్లి, మర్వెల్లీ బ్యాంకులో రైతు ఖాతాలకు పెట్టిన ఓల్డ్ లను తొలగించాలని వందలాదిమంది రైతులు బ్యాంకుల ముందు ఆందోళనకు దిగారన్నారు. ఇదే పరిస్థితి నారాయణఖేడ్, జహీరాబాద్, సంగారెడ్డి, అందోల్, పటాన్చెరు ప్రాంతాల్లో సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారులు జోక్యం చేసుకొని హోల్డ్ ఎత్తివేసేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.నర్సింలు, నాయకులు రాజయ్య, నరసింహారెడ్డి, రమేష్ గౌడ్, కృష్ణ, దత్తు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి భూమికే దిక్కులేదు.. దర్జాగా కబ్జాకి యత్నం

- హే పరమేశ్వరా.. నీ భూమిని నీవే రక్షించుకో..
- కబ్జాదారుల నుంచి నిన్ను నీవే కాపాడుకో కైలాసవాసా
- నేను బి ఆర్ ఎస్ లీడర్ని.. నా ఇష్టం వచ్చినట్లు కబ్జా చేసుకుంటా.. ఏం చేస్తారో చేస్కోండి..





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజాజ్యోతి జూన్ 26 :** హే పరమేశ్వరా.. నీ భూమికి నీవే రక్షకుడివి.. కబ్జాదారుల నుంచి నిన్ను నీవే కాపాడుకో కైలాసవాసా అంటూ కాలనీ వాసులు ఆందోళనకు దిగారు. శివాలయం భూమి స్థానిక బిఆర్ఎస్ కీలక నాయకుడు కబ్జా చేయడానికి చూస్తున్నారని భక్తులు బోరుమంటున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోగా సదురు బి ఆర్ ఎస్ కీలక నేత కావడంతో ప్రభుత్వ అధికారులు కూడా పరోక్షంగా సదరు నాయకుడికే వత్తాసు పలుకుతున్నారని భక్తులు ఆందోళన చెందుతున్నారు. వివరాలలోకి వెళితే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల దమ్మాయిగూడ మునిసిపాలిటీ పరిధిలోని లేక్ వ్యూ కాలనీ లో ఉన్న శివనాగేశ్వర దేవాలయం భూమిని స్థానిక బిఆర్ఎస్ కీలక నేత కబ్జా చేయడానికి చూస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు పది పదిహేను సంవత్సరాలకి ముందు నుండే ఇక్కడ ఈ గుడి ఉన్నదని కాలనీ వాసులు రోజువారీ పూజలు, అభిషేకాలు, నిత్యభజనలు, చేస్తున్నామని, వినాయక చవితి, దసరా దుర్గా నవరాత్రులు, ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా చేసుకుంటామని కాలనీ వాసులు చెప్తున్నారు. కాగా ఇటీవల ఆలయ అభివృద్ధి పనులతో పాటుగా పునర్ నిర్మాణం నిమిత్తం చందాలు వేసుకొని ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేపడుతున్నామని కాలనీ వాసులు అన్నారు. అయితే ఈ స్థలం లో దేవాలయం నిర్మాణం చేపట్టొదంటూ సదురు బి ఆర్ ఎస్ కీలక నేత జె సి బి తో వచ్చి గుడి ని మొత్తం కుల్చివేశారని కాలనీ వాసులు చెప్పుకొచ్చారు. అంతే కాకుండా జె సి బి సహాయంతో లారీల్లో మట్టిని కూడా తరలించారనీ చెప్పుకొచ్చారు. ఇదేంటని ప్రశ్నిస్తే వాగ్వాదానికి దిగుతూ, కొంత మంది అనుచరులను వెంట తీసుకొచ్చి మమ్ములని బెదిరింపులకు గురిచేస్తున్నారని అన్నారు. బస్తీ వాసులు దేవాలయం ఉన్నచోటనే దేవాలయాన్ని నిర్మించాలని ఆందోళన చేపట్టారు.

# ఈదమ్మ గుడి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**(ప్రజా జ్యోతి జూన్26/ తలకొండపల్లి)** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో పూర్తి ఇదమ్మ గుడి నిర్మాణంలో భాగంగా ఈరోజు స్లాబ్ నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేశ్ తన ట్రస్ట్ ద్వారా స్టీల్ సిమెంట్ భూ ఇప్పించడం జరిగింది స్లాబ్ నిర్మాణానికి సహకరించిన లితలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి జానయ్య శ్రీశైలం యాదయ్య యాదయ్య ఆంజనేయులు శివ యువ నాయకుడు బోదాస్ నరసింహ పెంటయ్య జంగయ్య చెన్నయ్య ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఉత్తమ పురస్కారం అందుకున్న శామీర్ పేట సహకార సంఘం చైర్మన్



**శామీర్ పేట, జూన్ 26 (ప్రజా జ్యోతి) :** రైతు సేవ సహకార సంఘం చైర్మన్ మధుకర్ రెడ్డిని ఉత్తమ పురస్కారంతో ఘనంగా సన్మానించారు. బుధవారం నగరంలోని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కేంద్ర సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ సత్తయ్య ఆధ్వర్యంలో మహాజన సభను నిర్వహించారు. ఈ సభలో 2023- 24 గాను రైతులకు ఉత్తమ సేవ అందిస్తూ రుణాలను అత్యధికంగా వస్తువులు చేసినందుకు శామీర్ పేట సహకార సంఘానికి ఉత్తమ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కేంద్ర సహకార సంఘం చైర్మన్ సత్తయ్య మాట్లాడుతూ ఉత్తమ పురస్కారం అందుకున్న మధుకర్ రెడ్డిని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. రైతులకు కావలసిన సౌకర్యాలను రైతు సేవ సహకార సంఘాల్లో ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఉత్తమ పురస్కారం లభించిన చైర్మన్ మధుకర్ రెడ్డిని, సంఘం సీఈవో నరసింహులు, సిబ్బందిని సత్తయ్య అభినందిస్తూ ఉత్తమ పురస్కారంతోపాటు మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ మారడం లేదు

- ప్రైవేటు బడులల్లో ఫీజుల పుస్తకాల వ్యాపారాన్ని నియంత్రించాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కూడా లేవు?
- ఏబీవీపీ స్టేట్ టెక్నికల్ సెల్ కో కన్వీనర్ రాకేష్





**మొయినాబాద్ జూన్ 26(ప్రజా జ్యోతి)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మొయినాబాద్ శాఖ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం చేశారు ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ టెక్నికల్ సెల్ కో కన్వీనర్ రాకేష్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గత ప్రభుత్వాలలో ఎలాంటి సమస్యలు అయితే ఉన్నాయో అవే సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. పేద, మధ్యతరగతి గ్రామీణ విద్యార్థులు అనేక మంది ప్రభుత్వ పాఠశాలలో ఉన్నరని, పరిస్థితులకు భయపడి వారి తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ స్కూల్లో చదివించడానికి మొగ్గు చూపుతున్నారన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియామకం చేసి, గత ప్రభుత్వాల తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా ఉండాలని ఆయన సూచించారు. కావున ఈ రోజు బందుకు పిలుపునివ్వడం జరిగింది మొయినాబాద్ శాఖ పాఠశాల యాజమాన్యాలు సహకరించినందుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివ,భారత్,సాయి కేశవ్, మని, రాకేష్ అఖిల్,సూర్య,చందు,మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు



**శామీర్ పేట్, జూన్ 26 (ప్రజా జ్యోతి) :** మాజీ ముఖ్యమంత్రిని మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం శామీర్ పేట మండలం కు చెందిన జడ్పిటిసి అనిత, ఎంపీపీ ఎల్లుబాయి, యూత్ అధ్యక్షుడు బీఎన్ రెడ్డి, పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆధ్వర్యంలో వెళ్లి ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. కెసిఆర్ ను కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులకు పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి శ్రమించాలని వారికి సూచించారు.

# మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**శామీర్ పేట్ , జూన్ 26 (ప్రజా జ్యోతి) :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరమార్శించారు. శామీర్ పేట మండలం లాల్ గడి మలక్ పేట గ్రామానికి చెందిన ఎల్లం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశాడు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ఎల్లం కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జహంగీర్, శ్రీనివాస్ రెడ్డి, జగదీష్ గౌడ్, వెంకట్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం



**శామీర్ పేట్ , జూన్ 26 (ప్రజా జ్యోతి) :** శ్రీ పెద్దమ్మ తల్లి ఆలం వద్ద ఘనంగా అన్నదానం చేపట్టారు. బుధవారం శామీర్ పేట మండలం తూముకుంట మున్సిపల్ ఉప్పర్ పల్లి పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పరిపల్లికి చెందిన పొంగూరి డోల శ్రీలక్ష్మి జన్మదిన సందర్భంగా తాత పొంగూరి సాంబయ్య పుణ్యవతి దంపతులు, పొంగూరి శ్రీనివాసరావు శిరీష దంపతులు, వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తింపజేస్తాం

మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

- స్వచ్ఛ ఆదిభట్ల మున్సిపాలిటీ కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం, జూన్ 26 (ప్రజాజ్యోతి):** అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాల లబ్ధి వర్తింపజేసే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీలో బుధవారం నిర్వహించిన స్వచ్ఛ ఆదిభట్ల కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా వార్డుల్లో వివిధ శాఖల అధికారులతో కలసి ఇంటింటా తిరుగుతూ ప్రజా సమస్యల్ని అడిగి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఆదిభట్ల బస్ స్టాప్ పరిసర ప్రాంతాల్లో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం ఆదిభట్ల స్మశాన వాటికకు ఎస్సీ స్మశాన వాటికకు మ-రమ్మత్తుల కోసం రూ. 20 లక్షలు కేటాయించారు. పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అవసరమైన అన్నిచోట్ల ప్రజల సౌకర్యార్థం వీధి దీపాలు, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థను తక్షణమే ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్, కమిషనర్ బాలకృష్ణ, డీఈశిల్ప, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

- డ్రగ్స్ పై మహేశ్వరం పోలీసులు ఉక్కు పాదం
- మహేశ్వరంలో డ్రక్స్ పై అవగాహన ర్యాలీ
- మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు






**మహేశ్వరం, జూన్ 26,(ప్రజా జ్యోతి )** డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం అని మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు,అన్నారు. డ్రెస్ పట్ల అవగాహన కోసం మహేశ్వరం పోలీసుల ఆధ్వర్యంలో మహేశ్వరం మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిసిన దొరికిన కఠినమైన చర్యలు తీసుకుంటామని సిఐ అన్నారు. యువత తమ బంగారు భవిష్యత్తు డ్రగ్స్ వాడి నాశనం చేసుకోవద్దని తమ తల్లిదండ్రులు పిల్లల పై ఎన్నో ఆశలు పెట్టుకొని లక్షలు పెట్టి చదువుపిస్తున్న విద్యార్థులు తమ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి విద్యను అభ్యసిస్తూ సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. డ్రగ్స్ వల్ల ఎన్నో కుటుంబాలు నాశనం కావడం జరిగిందని డ్రగ్స్ పట్ల పోలీసులు నిరంతరం నిఘా ఉంటుందని ఎవరు దొరికిన కఠినంగా శిక్షించడం జరుగుతుందని ప్రభుత్వం కూడా చాలా సీరియస్ గా ఉందని దీనిపై కఠినంగా వ్యవహరించడం తప్ప నిర్లక్ష్యం చేసేది లేదని అన్నారు. ప్రతి ఒక్కరు మహేశ్వరంలో గల్లి గల్లికి నిగా ఉంటుందని ఎక్కడ ఎవరు అమ్మిన కొన్న సమాచారం అందించాలని సిఐ కోరారు. డ్రగ్స్ రైతు సమాజం కోసం అందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్, సీనియర్ నాయకులు కుర్రోళ్ళ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అల్లే కుమార్, కృష్ణ యాదవ్, దేవేందర్ నాయక్, మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ,మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు వెంకట్ రెడ్డి, రవీందర్ పోలీస్ సిబ్బంది విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్, డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలి

- మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కాలనీ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్ యాదవ్

**మహేశ్వరం,బాలాపూర్, జూన్ 27, (ప్రజా జ్యోతి )** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సబితా ఇంద్రారెడ్డి కాలనీ మర్రిగూడ నాదర్గుల్ సంబంధించిన 60 గజాలకు ప్లాట్ల అభివృద్ధి కోసం కరెంటు గురించి, వాటర్ అండ్ డ్రైనేజ్ సంబంధించిన సమస్యల గురించి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారిని కలవడం జరిగింది. అలాగే 60 గజాలకు సంబంధించిన ప్లాట్లు కొన్ని కబ్జా కావడం జరిగిందని బాలాపూర్ ఎమ్మార్వో గారికి కూడా కలిసి ఈ సమస్యను పరిష్కరించి సర్వే చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి కాలనీ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్ యాదవ్,ఉపాధ్యక్షులు బంగారు మురలీమోహన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగారి అశోక్, కమిటీ సభ్యులు కంది కంటి పెంటయ్య గౌడ్,బాలాజీ, విట్టల్,దర్శన్,రంగారెడ్డి శ్రీబాలరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగంపై కాంగ్రెస్ చిన్నచూపు

- స్వచ్ఛందంగా బందు పాటించిన విద్యాసంస్థలు
- ఏబివిపి పాఠశాలల బంద్ విజయవంతం
- ఏబివిపి కందుకురు నగర కార్యదర్శి డిల్లి బాను ప్రసాద్





**మహేశ్వరం,కందుకూరు, జూన్ 26,(ప్రజా జ్యోతి )** విద్యారంగంపై కాంగ్రెస్ చిన్నచూపు చూస్తుందని ఏబివిపి కందుకురు నగర కార్యదర్శి డిల్లి బాను ప్రసాద్ అన్నారు.రాష్ట్రంలో పరిపాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టు కోల్పోయారని, కనీసం విద్యా శాఖ మంత్రిని నియమించుకునే అర్హత కూడా ఆయనకు లేకుండా పోయిందని ఏబివిపి కందుకురు నగర కార్యదర్శి డిల్లి బాను ప్రసాద్ అన్నారు. విద్యారంగం పట్ల ప్రభుత్వం కనబరుస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసంగా బుధవారం రాష్ట్ర శాఖ ఇచ్చిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయ్యిందని అన్నారు.ఈ సందర్భంగా డిల్లి భాను ప్రసాద్ మాట్లాడుతూ,మద్యానికి మంత్రిని నియమించిన ముఖ్యమంత్రికి విద్యకు మంత్రిని నియమించాలనే సోయి లేకపోవడం సిగ్గుచేటన్నారు.ఇదే విషయమై ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించినప్పటికి దున్నపోతుమీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు.గత ప్రభుత్వ విధానాలనే కాంగ్రెస్ సర్కారు కొనసాగిస్తున్నదని,దానివలన ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని తెలిపారు. దీనిని ఆసరా చేసుకొని ప్రైవేటు,కార్పొరేటు విద్యాసంస్థలు దోపిడికి తెరలేపాయని వివరించారు. ఫీజుల నియంత్రచట్టం లేకపోవడం వల్ల ఎవరికి తోచిన విధంగా వారు ఫీజుల వసూళ్ళకు పాల్పడుతున్నారన్నారు. పుస్తకాలు,యూనిఫామ్స్ విక్రయించే,నిబంధనలు పాటించని పాఠశాలల గుర్తింపు రద్దు,డిఈఓ,ఎంఈఓల నియామకం వెంటనే చేపట్టాలని,మధ్యాహ్న భోజనంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపి,నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న కాంట్రాక్టరులపై చర్యలు తీసుకోవాలని, మెగా డీఎస్సీ చేపట్టి 24వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, అటెండర్,స్కావెంజర్లను నియమించాలని, విద్యా హక్కుచట్టం కింద ప్రైవేటు పాఠశాలల్లో 25శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్ల పరిష్కారం అయ్యేంత వరకు కాంగ్రెస్ సర్కారును వెంటాడుతామని హెచ్చరించారు. బందుకు సహకరించిన పాఠశాలల యాజమాన్యాలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సోషల్ మీడియా కన్వీనర్ తిక్కల మణికుమార్, అమరేందర్, ప్రకాష్,వంశీ, బన్నీ, వినయ్, ప్రవీణ్, కిషోర్ , శ్రీనివాస్,రాజు, అభి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని

# ఏబీవీపి ఆద్వర్యంలో పాఠశాలల బంద్

- ఏబీవీపి మహేశ్వరం కార్యదర్శి జమాల్ పూర్ రాఘవేంద్ర




**మహేశ్వరం, జూన్, 26 (ప్రజా జ్యోతి )** ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ఏబీవీపి మహేశ్వరం కార్యదర్శి జమాల్ పూర్ రాఘవేంద్ర డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని,ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ఏబివిపి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది.దీనిలో భాగంగా మహేశ్వరం మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపి మహేశ్వరం నగర కార్యదర్శి జమాల్ పూర్ రాఘవేంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుండు అని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలలు ప్రారంభం అయి పది నుంచి పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గుచేటని,ప్రభుత్వ పాఠశాలల్లో కనీస,మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు.ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్కలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారి పరోక్షంగా వారికి సహకరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా,ఉపాద్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేట్,కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని,ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ,యూనిఫాం,షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలి అని,ప్రభుత్వ పాఠశాలల్లో కనీస,మౌళిక సదుపాయాలు కల్పించాలని, మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాద్యాయ పోస్టులు భర్తీ చేయాలని,విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేదల కోసం 25సీట్లు కేటాయించాలని, ఖాళీగా ఉన్న డీఈవో,ఎంఈవో పోస్టు భర్తీ చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్, పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మహేశ్వరం టౌన్ జాయింట్ సెక్రెటరీ రాజేష్, ఏబీవీపీ మహేశ్వరం నాయకులు వంశి, స్వామి, దుర్గా, యశ్వంత్, ప్రవీణ్ గణేష్, ధనుష్, కార్తీక్, సహిద్, తదితరులు పాల్గొన్నారు.